# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, || ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి || మంగళవారం 04 ఫిబ్రవరి, 2025 || సంపుటి : 04 / సంచిక : 03/ పేజీలు : 8 / వెల : రూ.5/-




తిరుపతి తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ..




# శ్రీవారి భక్తులకు అలర్ట్..!!

- రథసప్తమి వేళ ఆ దర్శనాలన్నీ రద్దు..
- తిరుమలలో రథసప్తమి వేడుకలకు టీటీడీ అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు
- రథసప్తమి వేడుకలకు తిరుమల మాడవీధులు ముస్తాబయ్యాయి
- ప్రివిలేజ్ దర్శనాలన్నింటినీ రద్దు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది
- ఉదయం సూర్యప్రభ వాహనసేవతో వేడుకలు ప్రారంభమవుతాయి..
- రాత్రి చంద్రప్రభ వాహనసేవతో వేడుకలు ముగుస్తాయి..
- మాడవీధుల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు..గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులకు అనుమతి

తిరుమలలో రథసప్తమి వేడుకలకు టీటీడీ అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. రథసప్తమి వేడుకలకు తిరుమల మాడవీధులు ముస్తాబయ్యాయి. దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు హాజరుకానుండటంతో భద్రతా ఏర్పాట్లపై ఫోకస్ చేసింది టీటీడీ. ప్రివిలేజ్ దర్శనాలన్నింటినీ రద్దు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది.

..2వ పేజీలో

తిరుమలలో రథసప్తమి వేడుకలకు టీటీడీ అధికారులు పకడ్బంధీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. రథసప్తమి వేడుకలకు తిరుమల మాడవీధులు ముస్తాబయ్యాయి. దాదాపు రెండు లక్షలకు పైగా భక్తులు హాజరుకానుండటంతో భద్రతా ఏర్పాట్లపై ఫోకస్ చేసింది టీటీడీ. ప్రివిలేజ్ దర్శనాలన్నింటినీ రద్దు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఉదయం సూర్యప్రభ వాహనసేవతో వేడుకలు ప్రారంభమవుతాయి.. రాత్రి చంద్రప్రభ వాహనసేవతో




తెలంగాణ ఈఏపీసెట్ పూర్తి షెడ్యూల్

# వచ్చేసింది..

## నోటిఫికేషన్ విడుదల ఎప్పుడంటే?

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ఈఏపీసెట్ 2025 పరీక్షలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి షెడ్యూల్‌ను విడుదల చేసింది. మే మొదటి వారంలో ఈ పరీక్షలు ఆన్ లైన్ విధానంలో నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ విడుదల తేదీ, అప్లికేషన్ వివరాలు ఈ కింద తెలుసుకోవచ్చు..

**హైదరాబాద్, ఫిబ్రవరి 3:** తెలంగాణలో పలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌లను ఉన్నత విద్యా మండలి సోమవారం (ఫిబ్రవరి 3) విడుదల చేసింది. గతంలో ఓవరాల్ సెట్లకు సంబంధించి ఎగ్జామ్ తేదీలను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి.. నేడు తెలంగాణ EACET, తెలంగాణ పీజీఈసెట్‌లకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌లను విడుదల చేసింది. జేఎన్టీయూ హైదరాబాదులో తెలంగాణ ఈఏపీసెట్ 2025 కమిటీ మొదటి భేటీ జరిగింది. ఇందులో వెబ్‌సైట్ అప్లికేషన్ స్వీకరణ తేదీలు, ఎగ్జామ్ తేదీలను కమిటీ ఆమోదించిందని EAPCET కన్వీనర్ డీన్ కుమార్ తెలిపారు.

**తెలంగాణ EAPCET 2025 షెడ్యుల్ ఇదే..**

**నోటిఫికేషన్ విడుదల తేదీ:** 20-02-2025 అప్లికేషన్ల స్వీకరణ తేదీలు: ఫిబ్రవరి 25 నుంచి

..2వ పేజీలో

## ప్రపంచ దేశాల్లో భారత్ పేరు...

# మార్మోగుతోంది

సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం

భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయి

భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు.

- ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించా..
- ఏఐ సాంకేతికతలో భారత్ ముందుంది
- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది
- వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు
- మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది
- పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి
- ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది
- వృద్ధిరేటు పెంచేలా ఈ బడ్జెట్ ఉంది
- ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి
- అభివృద్ధికి ఢిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది
- ఢిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు
- సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి
- గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది
- మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది
- అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది
- అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం
- ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

..2వ పేజీలో



**ఢిల్లీ:** భారత్ అభివృద్ధిని ప్రపంచదేశాలు గమనిస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలోనూ దీన్ని గమనించానని చెప్పారు. గతంలో ఐటీపై, ఇప్పుడు ఏఐపై దృష్టి పెరిగిందన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐ సాంకేతికతలో భారత్ ముందుందని చెప్పారు. ప్రపంచ దేశాల్లో మన దేశం పేరు మార్మోగుతోందన్నారు. "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలుస్తుంది. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. పన్ను సంస్కరణల్లో చాలా మార్పులు జరిగాయి. విద్యుత్ రంగంలో సంస్కరణలు ప్రథమంగా ఏపీలోనే జరిగాయి. ఎంఎస్ఎంఈ పాలసీ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోంది. దేశంలో పెట్టుబడులకు చాలా మంది ముందుకొస్తున్నారు. పలు రంగాల్లో భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. నూతన ఆవిష్కరణలతో పాటు మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతోంది. వృద్ధిరేటు పెంచేలా ఈ బడ్జెట్ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్యవేత్తల్లో భారతీయులే ప్రముఖంగా ఉంటున్నారు. సమ్మిళిత వృద్ధితోనే అభివృద్ధి సాధ్యం. ఎవరికి ఓట్లు వేస్తే మంచి జరుగుతుందో ఆలోచించాలి. ఢిల్లీలో వాతావరణ

## ఏపీ చాలా నష్టపోయింది..

# గట్టెక్కించాలి!

అరవింద్ పనగడియాను కోరిన చంద్రబాబు

- దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది
- ఐదేళ్ల దుష్పరిపాలనతో రాష్ట్రం చాలా నష్టపోయింది
- ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉంది
- అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది
- గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు
- రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు
- ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలి

**ఢిల్లీ:** 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఢిల్లీలో సుమారు 2 గంటల పాటు సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పరిణామాలను పనగడియా దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ఐదేళ్లలో రంగాల వారీగా జరిగిన నష్టంపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు. 2019-24 మధ్య జరిగిన ఆర్థిక విధ్వంసంపై ఆయన వివరించారు.



"దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీకి తక్కువ జీడీపీ ఉంది. ఐదేళ్ల దుష్పరిపాలనతో రాష్ట్రం చాలా నష్టపోయింది. ఏపీ ఆర్థిక స్థితి దారుణంగా ఉందని.. అప్పులు తిరిగి చెల్లించే స్థితిలో లేదని నీతిఆయోగ్ చెప్పింది. గత ఐదేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు తెచ్చారు. రూ.లక్షన్నర కోట్లకు పైగా బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ఆర్థికంగా గట్టెక్కించే చర్యలకు సహకరించాలి"అని అరవింద్ పనగడియాను చంద్రబాబు కోరారు.



## నటుడు సోనూసూద్‌ను అభినందించిన

# సీఎం చంద్రబాబు

- ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది
- ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు
- ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది
- 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబును నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూసూద్ సోమవారం అమరావతిలోని సచివాలయంలో కలిశారు. ఏపీ ప్రభుత్వానికి సోనూసూద్ ఫౌండేషన్ నాలుగు అంబులెన్స్‌లను అందించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును కలిసిన సోనూసూద్.. ఫౌండేషన్ అంబులెన్స్‌లను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించారు. అనంతరం నాలుగు అంబులెన్స్‌లను సీఎం ప్రారంభించారు. మర్యాద పూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్‌ను ఈ సందర్భంగా చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
మంగళవారం 04 ఫిబ్రవరి, 2025

# ప్రపంచ దేశాల్లో భారత్ పేరు మార్మోగుతోంది

(మొదటిపేజీ తరువాయి)కాలుష్యంతో పాటు రాజకీయ కాలుష్యం కూడా ఉంది. అభివృద్ధికి ఢిల్లీ ఆమడ దూరంలో ఆగిపోయింది. సమస్యల వలయంలో చిక్కుకుంది. అభివృద్ధి కావాలంటే భాజపాకు ఓట్లు వేయాలి. ఢిల్లీలో భాజపా గెలుపు.. దేశ ప్రగతికి మలుపు. సంపద దోచుకునేవాళ్లు కాదు.. పంచేవాళ్లు కావాలి. విభజనతోనే కాదు.. గత ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఏపీ పూర్తిగా దెబ్బతింది. విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి చేయూతనివ్వాలని కేంద్రాన్ని కోరుతున్నా. మన పరిపాలన బాగుంటే కేంద్రం చేయూత ఇస్తుంది. అప్పుడు ఏపీ అభివృద్ధి పరుగులు తీస్తుంది. అన్ని రంగాల్లో జరిగిన విధ్వంసాన్ని ఇప్పుడిప్పుడే చక్కదిద్దుతున్నాం. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా ముందుకెళు తున్నాం" అని చంద్రబాబు అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీ పేరు



ప్రస్తావించలేదన్న విమర్శలపై సీఎం స్పందించారు. పేరు ప్రస్తావించనంత మాత్రాన రాష్ట్రానికి నిధులు రానట్లు కాదన్నారు. కొన్ని పథకాలకు ఎప్పటిలాగే నిధులు కేటాయించారని చెప్పారు. "కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన పథకాల నిధులను గరిష్ఠంగా ఉపయోగించుకునే అవకాశం ఏపీకే ఉంది. ఈ మేరకు ఇదివరకే మేం ఆయా రంగాల్లో పాలసీలు తీసుకొచ్చాం. విభజన కన్నా వైకాపా పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగింది. ఈ రెండు అంశాలను ఆర్థిక సంఘానికి వివరించి నిధులు కోరతాం" అని చంద్రబాబు తెలిపారు.

### తెలంగాణ ఈఏపీసెట్ పూర్తి షెడ్యూల్

## వచ్చేసింది..!

(మొదటిపేజీ తరువాయి) ఏప్రిల్ 4 వరకు అగ్రికల్చర్ & ఫార్మసీ పరీక్ష తేదీలు: ఏప్రిల్ 29,30 ఇంజినీరింగ్ పరీక్ష తేదీలు: మే 2, 3, 4, 5
నోటిఫికేషన్ విడుదల తేదీ: 12-03-2025 అప్లికేషన్ల స్వీకరణ తేదీలు: మార్చి 17 నుంచి మే 19 వరకు పరీక్ష తేదీలు: జూన్ 16, 17, 18, 19... ఈ ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లను ఎగ్జామ్స్ కు వారం ముందు విడుదల చేయనున్నారు. త్వరలోనే ఆయా సెట్ల వెబ్ సైట్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఉన్నత విద్యామండలి పేర్కొంది.

## శ్రీవారి భక్తులకు అలర్ట్..!!

(మొదటిపేజీ తరువాయి) వేడుకలు ముగుస్తాయి.. ఈ మేరకు మాడవీధుల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేశారు. గ్యాలరీల్లో 2లక్షల మంది భక్తులకు అనుమతించనున్నారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేక ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. మంది భక్తులకు అనుమతించనున్నారు. మంగళవారం ఉదయం 5.30కి సూర్యప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ప్రారంభమవుతాయి. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహన సేవ.. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహన సేవ, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహన సేవ, మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహన సేవ, సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహన సేవ ఉంటుంది. రాత్రి 8 గంటల నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహన సేవతో రథసప్తమి వేడుకలు ముగుస్తాయి. ప్రత్యక్ష నారాయణుడైన సూర్యుడు జన్మించిన మాఘ శుద్ధ సప్తమి రోజున రథ సప్తమి వేడుకలు దేశవ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుగుతాయి. త్రిమూర్తి స్వరూపుడైన సూర్యభగవానుడిని ఆరాధించడం వల్ల విశేషమైన ఫలితం కలుగుతుందని భక్తుల నమ్మకం. మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సిఫారసు లేఖలు అనుమతించబడవని.. కేవలం సర్వదర్శనం మాత్రమే ఉంటుందన్నారు ఈవో శ్యామలరావు.. రథసప్తమి సందర్భంగా అష్టాదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు రద్దు చేసినట్టు ప్రకటించింది టీటీడీ.. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, వికలాంగుల ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసింది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసింది. సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరుకానుండటంతో గత అనుభవాల దృష్ట్యా గ్యాలరీల్లో ఉండే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తోంది పాలకమండలి.

## గిరిజన సంక్షేమ గురుకులాల్లో 8వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం..



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎనిమిదో తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ ఏడు గిరిజన గురుకులాల్లో ఇంటర్ ఎంపీసీ కోర్సులో 300 సీట్లు, ఇంటర్ బైపీసీ కోర్సులో 300 సీట్ల చొప్పున ఉన్నాయి. ఇక 8వ తరగతిలో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ రోజు (ఫిబ్రవరి 3) నుంచి ప్రారంభమవుతాయి. మార్చి 2, 2025వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య, వసతితో పాటు జాతీయ స్థాయిలో నిర్వహించే పలు ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ కూడా ఇస్తారు.

### అంతుచిక్కని వ్యాధితో 40లక్షల

## కోళ్లు మృత్యువాత

**ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పౌల్ట్రీ రైతులు తీవ్ర మనోవేదనలో ఉన్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కోళ్లు చనిపోతూ ఉండటంతో ఏం చేయాలో అర్థంకాక లబోదిబోమంటున్నారు. అప్పటి వరకూ ఆరోగ్యంగా కనిపించిన కోళ్లు.. గంటల వ్యవధిలోనే చనిపోతున్నట్లు చెబుతున్నారు. కోళ్లలో హెచ్15ఎన్ వైరస్ లక్షణాలు ఉన్నట్లు స్థానిక వెటర్నరీ వైద్యులు చెబుతున్నారు.**

ఏపీలో కోళ్ల మృత్యువాత తీవ్ర కలకలం రేపుతోంది. అంతుచిక్కని వ్యాధితో లక్షల కోళ్లు మృత్యువాత పడుతుండడం కలవరపెడుతోంది. ఒకపూట ఆరోగ్యంగా కనిపించిన కోళ్లు.. మరో పూటకి చనిపోతుండడం పౌల్ట్రీ రైతులకు తీరని నష్టం చేస్తోంది. ప్రధానంగా.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రోజుకు వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. గత 15 రోజుల్లో సుమారు 40 లక్షల కోళ్ళు చనిపోయాయి. రోజుకు ఒక్కో పౌల్ట్రీలో 10 వేల కోళ్లకు పైగా మృత్యువాతతో కోళ్ల ఫారాలు దగ్గర గుట్టలుగుట్టలుగా పడుతున్నాయి. డిసెంబర్‌లోనే మొదలైన అంతు చిక్కని వైరస్.. సంక్రాంతి తర్వాత మరింత విజృంభించింది. దాంతో.. లక్షల్లో కోళ్లు చనిపోయి%ా% పౌల్ట్రీ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. లక్షల కోళ్ల మృతితో లబోదిబోమంటున్నారు. బాదంపూడిలోని వెంకట మణికంఠ పౌల్ట్రీ ఫారంలోనే లక్షా 60 వేల కోళ్లు మరణించినట్లు రైతులు చెప్తున్నారు. కోళ్ల మృతిపై పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు పౌల్ట్రీ యాజమానులు. కోళ్ల వ్యాధులు, మృతిపై నెక్ గానీ, ప్రభుత్వం గానీ ఎలాంటి అవగాహన కల్పించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక.. H5N1 అనే వైరస్ సోకడంతో కోళ్లు మృత్యువాత పడుతున్నట్లు పశు సంవర్ధక శాఖ అధికారులు అనుమానిస్తున్నారు. ఇవే లక్షణాలతో గతంలోనూ లక్షల కోళ్లు మృత్యువాత పడినట్లు తెలిపారు. దాంతో.. మృతి చెందిన కోళ్ల శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపారు అధికారులు.



## ఉత్తరాంధ్రలో మోగిన ఎన్నికల నగారా..

**టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్**

ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. నేటి నుంచి పదో తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 11న పరిశీలన, 13న ఉపసంహరణ, 27న పోలింగ్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. మార్చి 3న ఎన్నికల ఫలితాలను ప్రకటిస్తారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల పరిధిలోని 123 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓట హక్కు వినియోగించుకుంటారు. ఈ ఎన్నికల్లో మొత్తం 21,555 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎక్కడైనా ఓటరుగా నమోదై ఉండాలి. అభ్యర్థి జనరల్ అయితే రూ.10 వేలు/ ఎస్సీ,ఎస్టీలైతే రూ.ఐదువేలు డిపాజిట్‌గా చెల్లించాలి. పూర్తిచేసిన నామినేషన్ ఫారం, ఆస్తులు, అప్పులు, కుటుంబానికి చెందిన సమాచారంతో ఆఫిడవిట్, ఓటరుగా ఉన్న వివరాలను సంబంధిత అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి సంతకంతో కూడిన సర్టిఫికెట్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేయాలి. నామినేషన్‌పై ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఉన్న పదిమంది ఓటర్లు బలపరుస్తూ సంతకాలు చేయాల్సి ఉంటుంది. నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి వద్దకు వెళ్లేందుకు పర్మిషన్ ఇస్తారు. నామినేషన్ల దాఖలు సమయంలో సందేహాలు నివృత్తి, ఇతరత్రా సహాయం కోసం కలెక్టరేట్ మొదటి అంతస్తుపైకి వెళ్లేటప్పుడు మెట్లకు ఎదురుగా ఉన్న చాంబర్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.





# జీఓ117 రద్దు చేయనున్న కూటమి సర్కార్..

### 7500 మోడల్ ప్రైమరీ స్కూల్స్ త్వరలో ఏర్పాటు!

**రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి భారీగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తుంది. దీనిలో భాగంగా గత ప్రభుత్వం తెచ్చిన జీఓ117ను కూటమి సర్కార్ రద్దు చేయనుంది. అంతేకాకుండా గత సర్కార్ ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించిన సంగతి తెలిసిందే. వీటిని తిరిగి విలీనం చేయనుంది..**

**అమరావతి, ఫిబ్రవరి 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి భారీగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ యోచిస్తుంది. మొత్తం 7,500 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు కసరత్తులు ప్రారంభించింది. ఇందుకోసం గత ప్రభుత్వం తెచ్చిన జీఓ117ను కూటమి సర్కార్ రద్దు చేయనుంది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉండే ఈ పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ చొప్పున కేటాయించనుంది. ఈ మేరకు త్వరలోనే కొత్త విధానాన్ని తీసుకురాబోతోంది. ఈ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కనీసం 60 మంది ఉండాలనే నిబంధన పెట్టినప్పటికీ.. 50 మంది ఉన్నా ఆదర్శ పాఠశాలలుగానే గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా గత సర్కార్ ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను



ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు తరలించిన సంగతి తెలిసిందే. అయితే తల్లిదండ్రుల కమిటీలు, స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయాల మేరకు ఆ తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయనున్నారు. పాఠశాలల మధ్య దూరం ఎక్కువగా ఉంటే బేసిక్ ప్రాథమిక బడులను కొనసాగించనున్నారు. దీంతో ఈ మోడల్ పాఠశాలల్లో 1 నుంచి 5 తరగతులు యథావిధిగా కొనసాగనున్నాయి. అయితే ఇందులో విద్యార్థుల సంఖ్య ఆధారంగా టీచర్లను కేటాయిస్తారు. జీఓ-117 రద్దు తర్వాత ప్రభుత్వం తీసుకురానున్న సంస్కరణలపై ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేశారు. మరోవైపు ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, గత ప్రభుత్వంలో 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలకు తరలించడంతో ఏకోపాధ్యాయ బడుల సంఖ్య భారీగా పెరిగింది. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 12,500లకుపైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 1,2 తరగతులు, 1 నుంచి 5 తరగతులకు ఒక్కరే టీచర్ ఉండటం గమనార్హం. అలాగే ఉపాధ్యాయుల బదిలీల ముసాయిదా చట్టాన్ని విద్యాశాఖ తయారు చేసింది. ఈ ముసాయిదాను వెబ్‌సైట్‌లో పెట్టి, సూచనలు, సలహాలు ఆహ్వానించనుంది. ముసాయిదాలో పేర్కొన్న అంశాలు ఏవంటే.. రెండేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారు బదిలీలకు అర్హులు. 8 ఏళ్లు పూర్తయితే తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉంటుంది. సీనియారిటీ లెక్కింపునకు అకడమిక్ సంవత్సరాలను ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది.. ఈ విధంగా రూపొందించిన ముసాయిదాను ఈ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అనంతరం ఫిబ్రవరి 10లోపు ప్రాథమిక సీనియారిటీ జాబితా విడుదల చేయనున్నారు.

## బడ్జెట్ సమావేశాల్లో కీలక పరిణామం..

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ప్రశంసించిన ఉపరాష్ట్రపతి ధన్కర్..**

**బొగ్గు, గనుల రంగంలో తీసుకువచ్చిన ఆవిష్కరణలపై కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగంలో మరింత పారదర్శకత తీసుకురావడంలో అలాగే సామర్థ్యాన్ని పెంచడంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కృషిచేశారని ధన్కర్ అభినందించారు.**

బొగ్గు, గనుల రంగంలో తీసుకువచ్చిన ఆవిష్కరణలపై కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగంలో మరింత పారదర్శకత తీసుకురావడంలో అలాగే సామర్థ్యాన్ని పెంచడంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కృషిచేశారని ధన్కర్ అభినందించారు. ఒకే



వేదిక నుంచి అవసరమైన అన్ని అనుమతులను పొందేందుకు వీలు కల్పించడం ద్వారా ఆమోద ప్రక్రియను సులభతరం చేసే పరివర్తనాత్మక చొరవ అయిన వినూత్న సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్‌ను ప్రారంభించడాన్ని ధంఖర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్ అమలుకు సంబంధించి రాజ్యసభలో డాక్టర్ దినేష్ శర్మ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమాధానమిస్తూ.. బొగ్గు రంగంలో కొనసాగుతున్న డిజిటల్ పరివర్తనను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ రంగం దాని ఎండ్-టు-ఎండ్ మైనింగ్ ప్రక్రియలను విస్తృతంగా డిజిటలైజేషన్ చేస్తోందని, దీని వలన పారదర్శకత, జవాబుదారీతనం గణనీయంగా పెరుగుతుందని ఆయన నొక్కిచెప్పారు. వ్యవస్థలోని వివిధ మాడ్యూల్స్ విజయవంతంగా ప్రారంభించబడ్డాయని కిషన్ రెడ్డి తెలియజేశారు. ఈ వ్యవస్థ పర్యావరణం, అటవీ %-% వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ పరివేష్ 1.0 పోర్టల్‌తో విజయవంతంగా అనుసంధానించినట్లు తెలిపారు. ఇంకా, ఇది రాబోయే ఎన్విరాన్‌మెంట్ 2.0 పోర్టల్‌తో అనుసంధానించబడుతుందని.. తగిన సమయంలో పూర్తిగా అమలు చేయనున్నట్లు తెలిపారు. 2015లో ప్రవేశపెట్టిన వేలం విధానం ద్వారా ఏర్పడిన పారదర్శకతను మరింత పెంచడంలో సింగిల్ విండో క్లియరెన్స్ వ్యవస్థను ప్రవేశపెట్టడం ఒక ముఖ్యమైన ముందడుగు అని మంత్రి కిషన్ రెడ్డి నొక్కి చెప్పారు. ఈ వ్యవస్థను మెరుగుపరచడానికి, కేటాయింపు పొందినవారికి సజావుగా పనిచేయడానికి బలమైన మద్దతును అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన సభకు హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో.. దేశీయ బొగ్గు రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, సంస్కరణలను అమలు చేసిందని కిషన్ రెడ్డి ప్రస్తావించారు. 2014 కి ముందు బొగ్గు బ్లాకులను ఏకపక్షంగా కేటాయించారని, దీని వల్లే అపఖ్యాతి పాలైన కోల్‌గేట్ కుంభకోణం జరిగిందని ఆయన ఎత్తి చూపారు. అయితే, వేలం వ్యవస్థ ప్రారంభమైనప్పటి నుంచి పారదర్శక వేలం ప్రక్రియ లేకుండా ఏ బొగ్గు బ్లాకును కేటాయించలేదు.. ఇది పారదర్శకత, జవాబుదారీతనానికి కట్టుబడి ఉండేలా చేస్తుందన్నారు. కేంద్ర మంత్రి సమాధానం చివరలో.. ఉపరాష్ట్రపతి ఉత్తరప్రదేశ్ కు చెందిన రాజ్యసభ సభ్యుడు దినేష్ శర్మను.. మీరు సమాధానంతో సంతృప్తి చెందారా..? అని ప్రశించారు. "నేను ఈ సమస్యను చాలా నిశితంగా పరిశీలించాను.. మంత్రిత్వ శాఖ కొంత అద్భుతమైన పని చేసినట్లు కనిపిస్తోంది" అని డాక్టర్ శర్మ సమాధానమిచ్చారు. "సింగిల్ విండో బొగ్గు వ్యవస్థ అద్భుతమైనది - గనులు మన సహజ సంపద. మంత్రిని అభినందించాలని నేను భావిస్తున్నాను" అని ఉపరాష్ట్రపతి వ్యాఖ్యానించారు. "రాజ్యసభలో ఈరోజు ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ రంగంలో పారదర్శకతను పెంపొందించడానికి చేపట్టిన కార్యక్రమాలను నేను హైలైట్ చేసాను. సింగిల్ విండోను ప్రశంసించినందుకు ఉపరాష్ట్రపతికి కూడా నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని జి కిషన్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో.. భారతదేశ మైనింగ్ రంగం సామర్థ్యం, పారదర్శకతను పెంచడానికి అనేక సంస్కరణలు చేసిందని కిషన్ రెడ్డి వివరించారు.

### పెళ్లికాని ప్రసాదులకు

## శుభ గడియలు..

**మరో 2 నెలలు అన్నీ మంచి ముహుర్తాలే!**

**మాగమాసం ప్రారంభమైంది. పెళ్లి చేసుకోవాలని ఉవ్విళూరుతున్న యువతకు ఇక అన్నీ మంచి ముహూర్తాలే. ఎన్నో ఆశలతో కొత్త జీవితం ప్రారంభించాలనుకునే వారికి జూన్ వరకు బోలెడన్ని శుభముహూర్తాలు ఉన్నాయి. ఈ మేరకు పండితులు ముహూర్తాల తేదీలు వెల్లడించారు. పైగా ఈ పెళ్లిళ్ల సీజన్‌లో ఎంతో మందికి జోవనోపాధి కూడా దొరకుతుంది..**

**హైదరాబాద్, ఫిబ్రవరి 3:** పెళ్లి చేసుకోవాలని ఉవ్విళూరుతున్న యువతకు ఇదొక శుభవార్త. ఎప్పుడెప్పుడా శుభ ఘడియలు వస్తాయని ఎదురుచూస్తున్న వారికి ఆ సమయం



దగ్గరగా వచ్చేసింది. ఎన్నో కలలతో, ఆశలతో జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని, భాగస్వామిని తమ జీవితంలోకి ఆహ్వానించాలని చూస్తున్న వారికి ఇప్పుడు ఇది మంచి పరిణామం. మాఘ మాసం ప్రారంభం కావటంతో తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. జనవరి 31 నుంచి మార్చి 16 వరకు చాలా మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. అంతేకాకుండా ఉగాది పండుగ తర్వాత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో కూడా మంచి ముహూర్తాలు ఉన్నాయట. అయితే.. ఇందులో కూడా ముఖ్యంగా ఫిబ్రవరి 16, మార్చి 16 ఈ రెండు తేదీల్లో మరిన్ని ఎక్కువగా పెళ్లిళ్లు జరగనున్నాయని మలక్‌పేటకు చెందిన వాస్తు పండితులు సింగిరి శ్రీనివాస్ తెలియజేశారు. పెళ్లిళ్ల సందడి మొదలైందంటే చేసుకునేవాళ్లకు సంబరం ఉంటుందేమో కానీ, దాని వల్ల ఎంతో మందికి జీవనోపాధి దొరుకుతుంది. వివాహ శుభ కార్యాలకు సంబంధించి 20 నుంచి 25 రంగాలకు చెందిన వందలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. వారికి చేతి నిండా పని దొరుకుతుంది. దీంతో వచ్చే రెండు నెలల్లో సగానికి పైగా రోజులు పెళ్లిళ్ల నిమిత్తం కళ్యాణ మండపాలు బుకింగ్ కూడా అయిపోతున్నాయి. ఇక పురోహితులు, ఈవెంట్ ఆర్గనైజర్ల సంగతి చెప్పక్కర్లేదు. వారికి ఈ రెండు నెలలు ఎంత డిమాండ్ ఉంటుందో తెలిసిన సంగతే. మరోవైపు.. క్యాటరింగ్, వస్త్ర వ్యాపారులు, బంగారం, వెండి వ్యాపారాలు, అలంకరణ మొదలైన వాటికి ఈ పెళ్లిళ్ల సీజన్‌లో ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇప్పటికే పెళ్లి నిర్ణయించుకున్న వాళ్లు షాపింగ్ మాల్స్ చుట్టూ బట్టలు వంటి కావల్సిన వస్తువులు కొంటున్నారు. దీంతో నగరంలో బడా బడా మాల్స్ వద్ద రద్దీ విపరీతంగా నెలకొంది. షాపింగ్ నిమిత్తం వచ్చేవారితో షాపులన్నీ సందడిగా మారాయి.

### అక్రమంగా నడుపుతూన్న ప్రీ ప్రైమరీ,యూకేజీ,ఎల్ కెజీలను

# నడుపుతున్న భాష్యం..!

**శ్రీ చైతన్య పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ ఫ్ ఐ నాయకులు**


**హిందూపురం జనవరి 03సూర్య న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా నడుపుచున్న భాష్యం పాఠశాల, చైతన్య పాఠశాల ల ను సీజ్ చేసి పాఠశాల ల పై చర్యలు




తీసుకోవాలి అని సోమవారం ఎస్ ఫ్ ఐ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు ఇస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా భాష్యం పాఠశాల మరియు శ్రీ చైతన్య పాఠశాలలో యూకేజీ ఎల్కేజీ నిర్వహణకు అనుమతులు లేకుండా యూకేజీ ఎల్కేజీ విద్యార్థులను కూడా పాఠశాలలో చేర్పించుకొని వేల రూపాయలు ఫీజు వసూలు చేస్తూ అన్నారు ఈ రకంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను వ్యాపారం చేస్తున్న భాష్యం మరియు శ్రీ చైతన్య పాఠశాల మరియు యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు.ముందస్తు అడ్మిషన్ ల కొరకు ప్రచారాలు నిర్వహిస్తున్న పాఠశాల ల పైచర్యలు తీసుకోవాలి అని ఎంపీడీఓ శివకుమార్, మండలవిద్యా అధికారి గంగప్ప కు వినతి పత్రం అందచేశారు. పాఠశాల ల పై చర్యలు తీసుకోని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, మంజునాథ్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజారా ధగా బజరా..!

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి03 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని రైతు బజార్లో వినియోగదారులకు, రైతు బజార్ ఆ లేక దగా బజార్ అన్నట్టు ఉందని, పలువురు


ఈరోజు కోదాడ రోడ్డులో గల ఎన్
ఎదురుగా ఉన్న మన రైతు మార్కె
ఈరోజు కూరగాయల ధరలు అన్
టమాట. కేజీ 7/-రూపాయలు
క్యాబేజీ. కేజీ 10/- రూపాయ
పచ్చిమిర్చి కేజీ 20/-రూపాయ
దొండకాయ కేజీ 25/-రూపాయ
వంకాయ. కేజీ 16/-రూపాయల
బంగాళదుంప. 20/-రూపాయలు
ఉల్లిగడ్డ. కేజీ32/-రూపాయలు
బీరకాయ కేజీ 45 రూపాయలు
క్యారెట్. కేజీ 20/-రూపాయలు
బీట్రూట్. కేజీ20/-రూపాయలు
ములగ. ఒకటి 15 రూపాయల
కాకర. కేజీ 30 రూపాయలు
పండుమిర్చి కేజీ 40 రూపాయలు
అల్లం. కేజీ 37/-రూపాయలు
వెల్లుల్లి. కేజీ 110 రూపాయ
వెల్లుల్లి లావులు కేజీ 170.రు
దోసకాయ. కేజీ26/-రూపాయలు
మిగతా కూరగాయలు కూడా 2/-
రూపాయల నుండి 6/- రూపాయ

విమర్శిస్తున్నారు రైతులు ఉండాల్సిన రైతు బజార్లో రైతులు ఎవరూ లేరని. దళారులు సిండికేట్ గా ఏర్పడి ప్రజలను నిలువుగా దోచుకుం టున్నారని పలువురు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. రైతు బజార్ కి వచ్చిన వినియోగదారుడికి చిల్లర లేదంటూ ఆయన కాడికి కూరగాయలు అంటగట్టేస్తున్నారు. రైతుబజార్లో ఉన్న వ్యాపారస్తులు ఎలక్ట్రానిక్ కాటాల డిస్ప్లే వినియోగదారుడికి కనిపించేలా పెట్టాల్సి ఉంది. కానీ ఏ వ్యాపారస్తుడు ఈ నియమాన్ని పాటించడం లేదు. పట్టణంలోని ఎన్ఎస్పీ ఎదురుగా ఉన్న కోటి కూరగాయల మార్కెట్లో లికేజీ టమాట 7 రూపాయలు ఉండగా. రైతు బజార్లో ఐదు రూపాయలు అదనంతో 12 రూపాయలు అయింది.క్యాబేజీ కోటి మార్కెట్లో కంటే రైతు బజార్లో తొమ్మిది రూపాయలు అదనం ఇలా చూసుకుంటూ పోతే కోటి మార్కెట్లో కంటే రైతు బజార్లో పచ్చిమిర్చి ఆరు రూపాయలు, దొండకాయ నాలుగు రూపాయలు, బంగాళదుంప 8 రూపాయలు, ఉల్లిపాయలు ఐదు రూపాయలు, క్యారెట్, బీట్రూట్, ఎనిమిది రూపాయలు చొప్పున , పండుమిర్చి పది రూపాయలు, అల్లం ఎనిమిది రూపాయలు, వెల్లుల్లి ఏకంగా 90 రూపాయలకు అదనం గా ప్రజలకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా రైతు మార్కెట్ రేట్ కంటే కేజీకి రెండు రూపాయల నుండి ఆరు రూపాయల తగ్గింపు ఇస్తామని కోటి బహిరంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నాడు.వాస్తవానికి ప్రజలకు రైతుబజార్ లోనే తక్కువ రేటుకు కూరగాయలు విక్రయించాల్సి ఉంది.బయట మార్కెట్ కు రైతు మార్కెట్ కు ఉన్న.తేడా ఉన్న సొమ్ము ఎవరు జేబుల్లోకి వెళ్తుందో లోగుట్టు పెరుమాళ్ళకెరుక. దీనిపై అధికారులు నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు

**హిందూపురం ఫిబ్రవరి 03సూర్య న్యూస్** స్థానిక పట్టణం లోని శ్రీ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సోమవారం ఘనంగావసంత పంచమి వేడుకలు నిర్వహించడం




జరిగింది.ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు వసంత పంచమి పార్వదినం పురస్కరించుకొని హెూమములు నిర్వహించి, 51మంది పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగినది. కార్యక్రమం అనంతరం వేద పండితుల వేదమంత్రాల నడుమ సరస్వతి అమ్మ వారి చిత్ర పటానికి ప్రత్యేక అలంకరణ గావించి విశేషాపూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రసాద వినిమయం గావించారు.ఈ కార్యక్రమము సత్య సాయి జిల్లా కార్యదర్శి రాధకృష్ణ,శ్రీ సరస్వతీ విద్యా మందిరము వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ విద్యారణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కార్యదర్శి జయప్రకాష్, సహాయ కార్యదర్శి బద్రీనాథ్, దేవాంగం శంకరప్ప,శ్రీనివాసులు దేవాంగం రవికుమార్, నవిత, తిరుమలేష్ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### అల్లిపల్లి మరియ తల్లీ పుణ్యక్షేత్రాన్ని దర్శించిన

# సొంగా రోషన్ కుమార్ దంపతులు

**ఏలూరు బ్యూరో/చింతలపూడి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** చింతలపూడి మండలం అల్లిపల్లి లో జరుగుతున్న అల్లిపల్లి మరియతల్లి మహెూత్సవాలకు ముఖ్య అతిధులు గా



పాల్గొన్న శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ దంపతులు ,అల్లిపల్లి మరియతల్లి పుణ్యక్షేత్ర డైరెక్టర్, విచారణ గురువు రెవ. ఫాదర్ మరియజోజి రాయ్ రోషన్ కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు,. అనంతరం చింతలపూడి శాసన సభ్యుడు రోషన్ కుమార్ మాట్లాడుతూ ఈ పుణ్యక్షేత్రం ను సందర్శించడం చాలా అదృష్టం అని, ఇక్కడికి వచ్చి వెళ్ళేవారిలో చాలా ఉత్సాహం కనిపిస్తుందన్నారు.ఈ పుణ్యక్షేత్రం ఇంత అభివృద్ధి చెందడానికి రెవ. ఫాదర్ మరియాజోజి రాయ్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఇక్కడకు వచ్చినవారందరు మరియ తల్లి ఆశీస్సులు పొంది క్షేమంగా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జడ్పిటిసి తాళ్లూరి రాధా రాణి, వై.వి.సత్యనారాయణ, గోలి సత్యనారాయణ రెడ్డి ఎస్ కే బాజీ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


### యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం...

# రంగస్థల కళల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

**కడప( యోగి వేమన విశ్వవిద్యాలయం) ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** యోగి వేమన విశ్వవిద్యాలయంలో రంగస్థల కళల



విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లలిత కళల విభాగ అధిపతి డాక్టర్ కోట మృత్యుంజరావు ఈ సభకు విచ్చేశారు. అందులో భాగంగా విద్యార్థులు అందరూ కలిసి డాక్టర్ కోట మృత్యుంజరావు మరియు డా "కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి మరియు వలసిగాండ్ల సుధాకర్ లను ఘనంగా సత్కరించారు. అనంతరం విభాగాధిపతి మాట్లాడుతూ యోగి వేమన విశ్వవిద్యాలయం అధికారుల ఆదేశాలతో రంగస్థల కళల అభ్యున్నతికి నిరంతరం పాటుపడతామని ఆయన తెలిపారు. అలాగే రోజురోజుకు అంతరించిపోతున్న ఈ కళకు ప్రాణం పోస్తున్నది మన యోగివేమన విశ్వవిద్యాలయం లో ఈ కోర్సులో ప్రవేశాలకు ఆసక్తి ఉన్నవాళ్లు డిగ్రీ కంప్లీట్ అయిపోయిన తర్వాత పీజీ డిప్లమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కోర్సు ప్రవేశం పొందడానికి అర్హులుగా పరిగణలోకి తీసుకుంటారు. ఇందులో మొత్తం 25 సీట్లు ఉంటాయి.ఈ బ్యాచ్ తో 14 బ్యాచ్





సోమవారం రోజు బయటికి వెల్లాయి. త్వరలో ఈ కోర్సుకు ప్రవేశాలు స్వీకరిస్తారు.యోగివేమన యూనివర్సిటీ లో ఇలాంటి రంగస్థల కళల కోర్సును ముందుకు తీసుకువెళుతున్న డా "కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి మరియు వలసిగండ్ల సుధాకర్ లను అభినందించడం జరిగింది. అనంతరం విద్యార్థులు తమ యొక్క సందేశాలు వినిపించారు.ఈ కార్యక్రమంలో రంగస్థల కలల






విద్యార్థులు మరియు బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఉపాధ్యాయులు సిహెచ్.వెంకటేష్, బి. చిన్న రాయుడు, బి. ఈరప్ప, ఎం.వాసవి, ఎస్.చంటి జూనియర్ అసిస్టెంట్ ఎం లక్ష్మయ్య ఆఫీసు సబ్ ఆర్డినేటర్ రవనమ్మ పాల్గొన్నారు.

### విద్యార్థుల ఆర్థిక సహాయం అందించిన

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ


**రైల్వే కోడూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్:** ఈ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు మానవత నిర్వహించడం జరిగింది అంతేకాక తొమ్మిది పదవ



తరగతి చదువుచున్న విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ మరియు మోటివేషన్ క్లాస్ నిర్వహించడమైనది ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమా శంకర్ మాట్లాడుతూ మేము చదువుకునే వయసులో కుటుంబ ఆర్థిక స్థితిగతులు వసతులు సరిత ఉండేటివి కాదని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉన్నాయని పేద విద్యార్థులంతా కూడా ప్రభుత్వం అందించే వనరులను సద్వినియోగం చేసుకుని విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభత్వ కళాశాల ప్రిన్సిపాల్ వై.నరసింహ మూర్తి మానవతా చైర్మన్ కె ప్రసాద్ వర్మ ప్రెసిడెంట్ యం చంద్రమోహన్ రాజు సెక్రటరీ ఆర్ చెంగల్ రెడ్డి పి.పుల్లమ రాజు రచన పాల్గొని 9వ తరగతి 10 వ తరగతి చదువుచున్న విద్యార్థి ని విద్యార్థులకు క్రమశిక్షణ లక్షణాలు కలిగిన వున్న విద్యార్థి ని విద్యార్థులకు మొత్తం ముగ్గురికి ఒక్కొక్కరికి 300 రూపాయల చొప్పున చిరు ఆర్థిక ప్రోత్సాహక బహుమతి తో పాటు ప్రశంసాపత్రాలు స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇవ్వడం జరిగింది.

# ప్రకృతి వ్యవసాయం లాభసాటి

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండలం మండల అధికారి ఏవో మల్లికా ఆధ్వరంలో ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది ఈరోజు ఎమ్మార్వో ఆఫీస్




ఎండిఓ ఆఫీస్ దగ్గర ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు పెట్టడం జరిగినది మాజీ ఎంపిటిసి గాదెల పనేంద్ర టిడిపి నాయకులు కాకలవారిపల్లె శివయ్య నాయుడు ప్రకృతి వ్యవసాయం స్టాల్ పరిశీలించడం జరిగినది ప్రతి రైతు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలని పడితే రైతుకు సలహాలు చూసిన ఇవ్వడం జరుగుతున్నది ప్రతి పంట కూడా నాటు ఆవు పేడతో మూత్రము పండించాలి ఒక నాటు ఆవు ఉంటే 30 ఎకరాలు ప్రకృతి వ్యవసాయం చేయవచ్చని తెలియజేయడం జరిగినది బొప్పాయి అరటి దోస కూరగాయలు పండించాలని సూచన సహాయం ఇవ్వడం జరిగినది పకృతి వ్యవసాయ సిబ్బంది ఎంసిపి బుల్లయ్య ఐసిఆర్పిలు సిబ్బంది హాజరడం జరిగినది.

### ఫీజు ఫోర్ ర్యాలీకి...

# భారీగా తరలి రండి

**జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రిమల్ల చెన్నకేశవరెడ్డి పిలుపు**

**పామిడి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** ఎన్నికల కంటే ముందు విద్యార్థులకు అన్ని సదుపాయాలు చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



విద్యార్థుల ఫీజు బకాయిలు సంబంధించి ఇబ్బందులకు గురి చేస్తున్న సంగతి తెలుసు అందులో భాగంగానే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు ఉన్న ఏ ఒక్క విద్యార్థిని ఇబ్బందులు గురి చేయకుండా అమ్మ ఒడి ఫీజు రియంబర్స్ మెంట్ ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు 3900 కోట్ల రూపాయలు విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 5 తారీకు అనంతపురం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందించి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ జరుగుతున్నందున పామిడి మండలంలో ఉన్నటువంటి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పలుసంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని చెన్నకేశవరెడ్డి పిలుపునిచ్చారు.

## ఇష్టంతో కొలిసి ఈశ్వర అంటే వరాలు ఇచ్చే భోగేశ్వరుడు

**పామిడి ఫిబ్రవరి 02 సూర్య న్యూస్** మాఘమాసంలో భక్తులు వరాలు ఇచ్చే దేవుడు ఈశ్వరుడు శివుని ఆజ్ఞ లేనిదే చిమైన కుట్టదని సామెత కష్టాలు ఉన్నప్పుడు కూడా శంభో



శంకర అంటే కరుణించి శివుడు భోగేశ్వర దేవాలయం వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో ఉన్నటువంటి సుప్రసిద్ధ దేవాలయం శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సోమవారం సందర్భంగా ప్రధాన అర్చకుడు రామేశ్వర స్వామి ఆలయ ఆదికారి కిష్టయ్య ఆధ్వర్యంలో దేవాలయంలో ఉన్నటువంటి మూల విరాట్ కి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరించారు స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన వందలాది మంది భక్తాదులు మాట్లాడుతూ అత్యంత ప్రీతికరమైన మాఘమాసం నెలలో ఇక్కడ ఉన్నటువంటి భోగేశ్వర స్వామిని తలుచుకుంటే ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్ని ఆపదలు ఉన్నా శంభో శంకర వేడుకుంటే వేడుకున్న వారికి కచ్చితంగా కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వాసమైన నమ్మకం అని భక్తులు తెలియజేశారు.

### ఉత్తమ నిర్మాతగా అవార్డు అందుకున్న...

# జిఎంఎస్ గ్యాలరీ అధినేత జిఎం సురేష్

**గోరంట్ల ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** గోరంట్ల పట్టణ వాసి జి ఎం ఎస్ గ్యాలరీ అధినేత జి.ఎం సురేష్ ఉత్తమ నిర్మాతగా అవార్డును పొందారు.అనంతపురం వేదికగా 7వ అనంత షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు రషీద్ భాష ఆధ్వర్యంలో ఆదివారం రోజుల అనంత కన్వెన్షన్ హాల్ లో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శకులు పుర ప్రముఖుల సమక్షంలో 18 విభాగాల్లో కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో గోరంట్ల పట్టణ కేంద్రానికి చెందిన జి యం యస్ గ్యాలరీ ఫిలిమ్స్ వాళ్ళు 12 కథల్లో పోటీ పడిన 4 కథలలో పబ్లిక్ టాయిలెట్ లేక మహిళలు పడుతున్న ఇబ్బందుల పై తయారు చేసిన స్క్రిప్ట్ మొదటి బహుమతి 50 వేల రూపాయలు బడ్జెట్ గెలుచుకుంది. 18 విభాగాల్లో అవార్డులు గెలుపొందిన వారికి పుర ప్రముఖుల చేతులమీదుగా అవార్డుల ప్రదానం జరిగింది.ఈ కార్యక్రమం లో 50



సంవత్సరాలుగా కెమెరామెన్ గా పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్, ఎంవి రఘు, వేంకటేశ్వర రావు స్క్రిప్ట్ రైటర్, వెంకట్ కట్టా వైస్ ప్రెసిడెంట్ హార్న్ బిల్,సూర్య నారాయణ, ఆర్డిఓ రిటైర్డ్ ,సూర్యనారాయణ రైటర్, జి యస్ రెడ్డి,అమెరికా తెలుగు అసోసియేషన్,గోపాలకృష్ణ ఎస్బిఐ రిటైర్డ్ , జేఎల్ మురళి అనంతపురం టౌన్ బ్యాంక్, శ్రీ ముడార్ సుధీర్ ఫ్రాక్స్ యాప్ ,సుబ్రమణ్యం అనంత రియాల్టీ, సుధాకర్ ప్రొడ్యూసర్, విజయ సాయి ట్రస్ట్, డిస్కవరీ అనంతపురం అనిల్ కుమార్, జై కిసాన్ నాగమల్లి ఓబులేసు , ట్రినిటీ హాస్పిటల్ విజయ్ కుమార్, శివరం లాడ్జి రాఘవేంద్ర, రమణ తో పాటుగా అనంతపురం ఫిల్మ్ సొసైటీ సభ్యులు, కంబదూరి నబీ రసూల్, తోట బాలాన్న, హెూన్నూరప్ప, తెలుగు వెలుగు టీవీ రెడ్డి, డి త్రి దాదు, యాంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 04 ఫిబ్రవరి, 2025

# ఏలూరు నగరపాలక సంస్థలో డిప్యూటీ మేయర్ల ఎంపిక

## ఏకగ్రీవంగా ఎంపికైన పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవానిలు

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లుగా 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గాభవాని లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఏలూరు నగరపాలక సంస్థ సమావేశపు మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి పి . ధాత్రిరెడ్డి ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ల ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఏలూరు నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న రెండు డిప్యూటీ మేయర్ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం ఎన్నిక ప్రక్రియ జరిగింది. కార్యక్రమానికి 30 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు.ఏలూరు నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న రెండు డిప్యూటీ మేయర్ స్థానాలకు 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాల దుర్గాభవాని లు నామినేషన్లు దాఖలు చేశారు. 30వ డివిజన్ కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు ను డిప్యూటీ మేయర్ పదవికి 36వ డివిజన్ కార్పొరేటర్ భీమవరపు హేమసుందరి ప్రతిపాదించగా, 12వ డివిజన్ కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు బలపరిచారు. 47వ డివిజన్ కార్పొరేటర్ వందనాలు దుర్గాభవాని ని డిప్యూటీ మేయర్ గా 37 డివిజన్ కార్పొరేటర్ పృధ్వి శారద ప్రతిపాదించగా 28వ డివిజన్ కార్పొరేషన్ తంగిరాల అరుణ బలపరిచారు. ఇతర కార్పొరేటర్లు ఎవరూ నామినేషన్లు దాఖలు చేయని కారణంగా డిప్యూటీ మేయర్లుగా ఎంపికైన పప్పు ఉమా మహేశ్వరరావు, వందనాల దుర్గా భవాని లు డిప్యూటీ మేయర్లు గా ఎం పికైనట్లు జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి ప్రకటించి వారికి ధ్రువపత్రాలను అందిం చారు. ఈ సందర్భంగా పప్పు ఉమా మహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని లను ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ షేక్ నూర్జహాన్, కోఆప్షన్ సభ్యులు ఎస్.ఎం. ఆర్. పెదబాబు, సహచర కార్పొరేటర్లు అభినందించారు.కార్యక్రమంలో ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భానుప్రతాప్, అదనపు కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముున్సిపల్ పాఠశాలలందు పనిచేస్తున్న స్వీపర్స్కు వేతనాలు వెంటనే ఇవ్వాలి

**ధర్మవరం ఫిబ్రవరి0 3 సూర్య న్యూస్ :** జే.వి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ.అయూబ్ ఖాన్. మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలందు పనిచేస్తున్న కంటెంజెంట్ ఆయాలకు అక్టోబర్ నెల నుంచి ఇప్పటివరకు వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని. చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని .వారి కుటుంబాలు పోషించుకోవడానికి అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న అతి తక్కువ వేతనం కేవలం 4000 రూపాయలతో వారు చాలా కష్టాల పాలవుతున్నారని ఇటువంటి చిరు ఉద్యోగులకు ప్రతినెల ఐదో తారీకు లోపు వేతనాలు మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా కమిషనర్ కి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీ ప్రమోద్ మాట్లాడుతూ రెండు రోజులలోపు వారి వేతనాలను మంజూరయ్యేటట్లు చర్యలు చేపడతానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్. హైదర్ వలీ, స్కూలు ఆయాల కమిటీ నాయకులు చౌడమ్మ, జయమ్మ, ప్రమీల,నాగలక్ష్మి,నాగరత్న, నాగమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# స్వతంత్ర ఎమ్మెల్సీఅభ్యర్థిగా జీవి సుందర్ పోటీ

### పట్టభద్రుల సమస్యలపై ప్రాధాన్యం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 03సూర్య న్యూస్** ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల స్వతంత్ర అభ్యర్థిగా జీవి సుందర్ పోటీ చేయనున్నారు. ఈ విషయాన్ని సుందర్ తండ్రి అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్ష కుమార్ సోమవారం కాకినాడలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా హర్ష కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత గత ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసే హామీలు ఇచ్చాయన్నారు. తాను తొలి నాటి నుంచి అన్యాయాన్ని ప్రశ్నించేతత్వం ఉండడంతో తన రెండవ కుమారుడు సుందర్ ని పట్టబద్రుల స్థానానికి పోటీలో నిలిపానన్నారు. ప్రజలు, పట్టభద్రుల తరపున సమస్యలను సుందర్ మండలిలో తన వాణిని వినిపిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థి జీవి సుందర్ మాట్లాడుతూ తన ముందు పని చేసిన వారి గురించి తెలుసుకున్నానని వారు ఉద్యోగ సమస్యలపైనే మాట్లాడారే తప్పా పట్టభద్రుల గురించి ప్రస్తావించలేదన్నారు. తాను సొంతంగా పట్టభద్రులకు ఉపయోగపడే మేనిఫెస్టోను తయారు చేసుకున్నానని విద్యా, ఉపాధి, హామీలపై దృష్టి సారిస్తానన్నారు. త్వరలోనే నామినేషన్ వేస్తారని సుందర్ చెప్పారు. ఇంతకుముందు సీఎంలు పనిచేసిన చంద్రబాబు, జగన్ ఇద్దరు నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేశారన్నారు. తనను గెలిపించాలని సుందర్ అభ్యర్థించారు. అనంతరం మేనిఫెస్టో కాపీని విడుదల చేశారు. ఈ సమావేశంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు తాళ్లూరు రాజు, నాయకులు బొజ్జా ఐశ్వర్య, నేతల హరిబాబు, కాశీ లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# లక్ష డబ్బుల కార్యక్రమం విజయవంతం చేయండి

### ఆలూరులో ఎమ్మార్పీఎస్ వాల్ పోస్టర్లు విడుదల

### జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ

**రాయలసీమ కోఆర్డినేటర్ జనవరి03 సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 7న హాలో మాదిగ ఛలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం ఆలూరు గెస్ట్ హౌస్ లో చలో హైదరాబాద్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదలింగ మాదిగ మాట్లాడుతూ, ఈనెల 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై హైదరాబాద్ పట్టణంలో జరిగే భారీ సాంస్కృతిక ప్రదర్శనకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి ఉపాధ్యక్షులు,జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ కోరారు. ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులతో కలిసి ముత్యాల గాదిలింగ విడుదల చేశారు. కొన్నేళ్లగాఎస్సీ వర్గీకరణయే ధ్యేయంగా పోరాటం కొనసాగిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ పట్టణంలో జరిగే భారీ సాంస్కృతిక ప్రదర్శనకూ పెద్దఎత్తున పాల్గొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా మాదిగల సత్తా చూపాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి తక్షణమే పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా తనవంతు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ సీనియర్ నాయకులు దాదాభాయ్,బి.మల్లయ్య,రాజన్న,ఎంపిటిసి మల్లికార్జున, సుధాకర్, గంగాధర్, ఎంశేకన్న,ఉచ్చీరంగ,బాబు తదితరులు పాల్గొన్నారు.



### ఐవీఎం సురేష్ సేవలు

# ప్రశంసనీయం

### తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి03 సూర్య న్యూస్ :** ఐవీఎం సురేష్ సేవలు ప్రశంసనీయమని తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి అన్నారు. సోమవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయంలో పురిటిగడ్డ ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఉయ్యూరుకు చెందిన తలసేమియా బాధిత చిన్నారి తొండమల్లి హేశ్విత వైద్యం కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం చెక్కును తహసీల్దార్ చేతులమీదుగా చిన్నారి తల్లికి అందచేశారు. పుట్టుకతో తలసేమియాతో బాధ పడుతున్న ఐదేళ్ల చిన్నారి హేశ్వితకు వైద్య ఖర్చుల కోసం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ సహాయం రూ.పది లక్షలు మంజూరు కాగా, మరో రూ.15 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో ఆమె సమస్యను తెలుసుకున్న ఐవీఎం సురేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రూ.లక్ష ఆర్థిక సహాయం అందచేయటం ముదావహం అని తహసీల్దార్ వనజాక్షి అన్నారు. గత రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంత ప్రజలకు ఐవీఎం సురేష్ అందిస్తున్న విస్తృత సమాజ సేవలు స్ఫూర్తిదాయకమని తహసీల్దార్ పేర్కొన్నారు.ఐవీఎం ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ మరింతమంది దాతల సంపూర్ణ సహకారం లభించి, ప్రభుత్వ సహకారం తోడై చిన్నారి హేశ్వితకు శస్త్ర చికిత్స విజయవంతంగా జరగాలని, తద్వారా బాలిక తన అనారోగ్యం నుంచి బయట పడి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆర్ఐ ఘంటసాల కృష్ణమోహన్, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజ్ కుమార్ (నాని), మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు హనుమానుల బెనర్జీ, మల్లుపెద్ది రాణి పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 02 సూర్య న్యూస్** రామేశ్వరం నందు కుంటుమల్ల పెద్దక్కయ్య కు అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అయినా సుభాన్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావుఫౌండేషన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్ , నరేంద్ర, సుమన్, మురళి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ మైనింగ్ ను అరికట్టాలి


### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్

**వేంపల్లి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్:** వేంపల్లి తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో జరుగుతున్న అక్రమ ముగ్గు రాయి మైనింగ్ ను అరికట్టాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా వేంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా సహజ సంపద అయినటివంటి ముగ్గురాయిని ఎలాంటి అనుమతులు లేకుం డా తవ్వకాలు జరుపుతున్నారని వాటిని అరికట్టాలని ఆయన అన్నారు రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కంటే ఎక్కువగా మైనింగ్ మాఫియా రెచ్చిపోయి తవ్వకాలు జరుగుతున్నారని అని అన్నారు కోట్ల రూపాయలు ముగ్గు రాయిని (తెల్ల బంగారం) కొల్ల కొడుతూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు ప్రజా సమస్య లును పరిష్కరించడం కోసం కాకుండా తమ స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు ఈ మధ్యకాలంలో వేముల మండలం లో ఒకరిని హత్య చేసేందుకు మైనింగ్ తవ్వకాలకు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్ వాడారు అంటే ఎంత మేరకు మైనింగ్ జరుగుతాఉందో అర్థమవుతుంది అని అన్నారు కూటమి ప్రభుత్వం లోని కొంతమంది నాయకులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తూ ఉన్న అధికారులు స్పందించకపోవడం దారుణమని అన్నారు ప్రజా సంపదను ప్రభుత్వ అనుమతులు లేకుండా దోచుకుంటున్న మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.స్థానిక తాసిల్దార్ స్పందించి అక్రమ మైనింగ్ ను ఆపని పక్షంలో ప్రజల అందరితో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రా రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ, చరణ్, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**మిర్యాలగూడ టౌన్ ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పరిధిలోని తడకమళ్ళ గ్రామంలో శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాల ధారణ గురుస్వాములు ఎర్ర శ్రీను, బొజ్జ సైదులు, పొన్నగోని నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాలను తడకమళ్ళ పూజారి భవాని శంకర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.అనంతరం గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు జలంధర్ రెడ్డి,చనగానిసైదులు,రమేష్,నారాయణరెడ్డి ,అనంతల నాగరాజు, గురుస్వాములు పొడిశెట్టి గిరి, బొజ్జ రమేష్,జిల్లా శ్రవణ్ పోలిశెట్టి చిట్టి,చందు, భాస్కరాచారి,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# మేధావులు భారతదేశ గౌరవ ప్రతిష్టలను మరింత పెంచాలి

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 03సూర్య న్యూస్ :** భారతదేశం చెందిన యువత తమ మేధాశక్తిని దేశ ప్రతిష్టను పెంచడానికి ఉపయోగించాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకళ్ళ బుల్లయ్య అన్నారు. సోమవారం మచిలీపట్నం కు చెందిన లంకిశెట్టి సాయి ఫణి సంతోష్(24) దక్షిణ భారతదేశంనుండి అమెరికా టెక్సాస్ ఏ అండ్ టీ యూనివర్సిటీలో "మాస్టారు ఆఫ్ లా "పూర్తి చేసుకుని భారతదేశం వచ్చిన సందర్భంగా సోమవారం లంకిశెట్టి కార్యాలయంలో సంతోష్ ను కొనకళ్ళతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టిడిపి కార్పొరేటర్లు, టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ బుల్లయ్య మాట్లాడుతు ప్రపంచ దేశాలలో మేధావులు మన భారతీయులు కావడం గర్వకారణం అని అన్నారు. భారతదేశంలో పుట్టిన యువత తమ మేధాశక్తితో భారతదేశంలో దేశ అభ్యున్నతి కోసం ఉపయోగించాలని అన్నారు. సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ 15వ డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ దంపతుల కుమారుడుగా సంతోష్ న్యాయ శాస్త్రంలో అచ్యునత పట్టా పొందితిరిగి భారతదేశానికి రావడం అభినందనీయమని అన్నారు. న్యాయ శాస్త్రంలోనూ సమాజసేవలోనూ సంతోష్ తండ్రికి మించిన తండ్రిగా ఎదగాలని అన్నారు. చాలామంది విదేశాలలో చదువుకొని డబ్బు కోసం విదేశాల్లోనే స్థిర పడుతున్నారని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఈ ధోరణి మారాలని బుల్లయ్య అన్నారు. నేడు భారతదేశంలో ప్రజలందరూ గౌరవించే ఏకైక అత్యున్నత వ్యవస్థ న్యాయ వ్యవస్థని అటువంటి న్యాయ వ్యవస్థలో ప్రవేశం రావడం పూర్వజన్మ సుకృతం అని బుల్లయ్య అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ నుండి ఎందరో మేధావులు రాష్ట్ర హైకోర్టులను ఇతర హైకోర్టులో న్యాయమూర్తులుగా సేవలందించారని అదే స్థాయిలో సంతోష్ ఎదగాలని అన్నారు.మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాదు మాట్లాడుతూ లంకిశెట్టి సాయి ఫణి సంతోష్ నేటి యువతరానికి మార్గదర్శకం అని అన్నారు. ప్రతి ఒక్కరూ కన్న తల్లిదండ్రులను జన్మస్థలాన్ని మర్చిపోకూడదని అన్నారు. పేదవారైన కక్షి దారులకు న్యాయం సత్వరమే అందే విధంగా విధంగా సంతోష్ వంటి యువ న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. కార్పొరేషన్ కార్పొరేటర్లు దింటకుర్తి సుధాకర్ మరియు 27వ డివిజన్ కార్పొరేటర్ మరియు రాష్ట్ర బీసీ సూర్య బలిజ సాధికారత కమిటీ కన్వీనర్ చిత్తజల్లు నాగ రాము , ఎలియాస్ రాళ్ల కొట్టు రాము మాట్లాడుతూ సాయి ఫణి సంతోష్ వంటి మేధావులు సేవలు రాష్ట్ర హైకోర్టులో అవసరమని,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సేవలు అందించి న్యాయమూర్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. చట్టాల పట్ల ప్రజలను చైతన్యపరచడంలో సంతోష్ తన సేవలను కూడా అందించాలని అన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ సాయి ఫణి సంతోష్ దక్షిణ భారతదేశంనుండి మాస్టర్ ఆఫ్ లా లో మొట్టమొదటిసారిగా అమెరికాలో తన పేరు నమోదు చేసుకోవడం భారతదేశంకి మచిలీపట్నానికి గర్వకారణం అని అన్నారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మరియు 15వ డివిజన్ మాజీ కౌన్సిలర్ మరకాని పరబ్రహ్మం మాట్లాడుతూ తమ డివిజన్ నుండి భారతదేశానికి ఒక మేధావి రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలియజేశారు. సాయి ఫణి సంతోష్ తన కాలేజీ స్థాయి నుండి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనటం తనకి ప్రత్యక్షంగా తెలుసని అన్నారు. తెలుగుదేశం పార్టీ రూరల్ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు మాట్లాడుతూ నేటి యువతలో విభిన్నంగా పెరిగి అతి తక్కువ కాలంలో అత్యున్నతమైన అరుదైన లా డిగ్రీ ని పొందిన సంతోష్ మచిలీపట్నానికి మణిహారమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీని 15వ డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజని సాయి ఫణి సంతోష్ ను నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాదిరెడ్డి అంజిబాబు కూడా పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## విచారణ జరిపి చట్టపరంగా

# న్యాయం చేస్తాం

**: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు ఫిబ్రవరి 03సూర్య న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమ వారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 93 ఫిర్యాదులు వచ్చాయి.



**ఫిర్యాదులు కొన్ని :-** 1) బెంగుళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని రూ. 3 లక్షలు తీసుకొని బెంగుళూరు కు చెందిన మనీషా జాబ్ కన్సల్టెన్సీ పేరుతో మోసం చేసిందని కర్నూలు, ఎన్ ఆర్ పేట కు చెందిన సమీర్ ఫిర్యాదు చేశారు. 2) నా కుమారుడు రాజు ప్రతి రోజు మద్యం సేవించి వచ్చి డబ్బులు ఇవ్వాలంటూ నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని కర్నూలు , మద్దూర్ నగర్ కు చెందిన అన్నమ్మ ఫిర్యాదు చేశారు. 3) హైదరాబాద్ లో గుడ్ క్రాప్ ఐటి సోల్యూషన్స్ ప్రవేట్ లిమిటెడ్ కు చెందిన చంద్రశేఖర్ నాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రూ. 2 లక్షల 60 వేలు తీసుకొని, 3 నెలల పాటు పని చేయుంచుకుని జీతాలు ఇవ్వకుండా, ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేశాడని కర్నూలు, పార్వతి నగర్ కు చెందిన కుర్వ ఆంజనేయులు, ఈశ్వర్ చందు ఫిర్యాదు చేశారు. 4) టెలి గ్రామ్ యాప్ లో వచ్చిన ట్రేడింగ్ లింక్ ను క్లిక్ చేసి చిన్న చిన్న మొత్తాలు డిపాజిట్ చేశాను , లాభాలు వస్తున్నాయనే నమ్మకంతో పెద్ద మొత్తాలలో డిపాజిట్ చేసినప్పుడు డబ్బులు తిరిగి రాలేదని రూ. 61,600 సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయానని రికవరీ చేయించాలని కర్నూలు , ఎల్. వెంకయ్య నగర్ కు చెందిన విశ్వకార్తీక్ ఫిర్యాదు చేశారు. 5) తెలియని వ్యక్తులు నా అన్న పై దాడి చేయడంతో పాటు ఇంటికి వచ్చి దుర్భాషలాడుతున్న వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, ఎన్టీఆర్ బిల్డింగ్స్, రాములవారి వీధికి చెందిన భవాని ఫిర్యాదు చేశారు. 6) నా పొలం ప్రక్కన ఉన్న గఫూర్ అతని పొలంలోని ఎక్కువగా ఉన్న నీళ్ళను నా పొలంలోకి వదిలి పంట నష్టం చేస్తున్నాడని వృధా అవుతున్న నీళ్ళకు అడ్డు కట్ట వేయకుండా నా పై బెదిరింపులకు పాల్పడుతున్నాడని ప్యాలకుర్తి కి చెందిన ఖాజా బందే నవాజ్ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా,సిఐ శివశంకర్ పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా

# పరిష్కారం చేయాలి

**జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..పిజిఆర్ఎస్ కు సంబంధించి రీఓపెన్ కేసుల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, ఆదోని వద్ద 51, పత్తికొండ ఆర్డీఓ వద్ద 39, కర్నూలు ఆర్డీఓ వద్ద 34, ఆదోని ఆర్డీఓ వద్ద 29, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, కర్నూలు వద్ద 24 రీ ఓపెన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అదే విధంగా రెవెన్యూ గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు రీఓపెన్ అయిన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 22ఎ గ్రీవెన్సులు జిల్లాలో సుమారు 326 ఓపెన్ అయ్యాయని, అందులో కృష్ణగిరి తహశీల్దార్ వద్ద 76, గోనెగండ్ల తహశీల్దార్ వద్ద 68 ఎక్కువ శాతం ఓపెన్ అయ్యాయని పరిష్కారం అయ్యే సమస్యను ఎప్పటికపుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయడానికి ఆప్షన్ ఎనేబుల్ చేయడం జరిగిందని, కావున ఆడిట్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పత్తికొండ ఆర్డీఓ వద్ద 17, ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 15, ఆర్డీఓ కర్నూలు వద్ద 10, డిఎస్ఓ వద్ద 2, ఎఓ కలెక్టరేట్, జిల్లా పురావస్తు అధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి, జిల్లా రిజిస్ట్రార్, డిఎస్పీ కర్నూలు, మున్సిపల్ కమీషనర్, వక్ఫ్ బోర్డు వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పు న పెండింగ్ లో వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కొండయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రథ సప్తమి సందర్భంగా తితిదే ఆధ్వర్యంలో

# సామూహిక సూర్య నమస్కారాలు

**కర్నూలు ఫిబ్రవరి 03సూర్య న్యూస్ :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు శివారులోని క్రెడో పాఠశాల నందు మంగళవారం ఉదయం 8-00 గంటలకు సామూహిక సూర్య నమస్కార కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాఠశాల యాజమాన్యం టి. శ్రావ్యలక్ష్మీ, ఎస్.బి.కార్తిక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య నమస్కారాలు చేయడం వల్ల ఆరోగ్యంతోపాటు విద్యార్థులలో జ్ఞాపకశక్తి, దేహం పటుత్వం కలుగుతుందని ఈ కార్యక్రమాలు తితిదే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీల తదితరులు పాల్గొన్నారు.




# 14 టైర్ లారీ ఓనర్ల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా దుగ్గెంపూడి ఈశ్వర్ రెడ్డి**

**అగ్రిమెంట్ ప్రకారం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ లారీ ఓనర్ల యూనియన్ చలామణి**

**రూల్స్ బ్రేక్ చేస్తూ ఆధిపత్యం చేలాయిస్తున్న గత యూనియన్**

**మణుగూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్:** 14 టైర్ టిప్పర్ల లారీ ఓనర్ల కాంగ్రెస్ అనుబంధ ఐ.ఎన్.టి.యు.సి సంఘం నూతన కమిటీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ 15 మంది సభ్యులతో ప్రకటించారు. సోమవారం లారీ అసోసియేషన్ కార్యాలయం ఎదురుగా లారీ ఓనర్లు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరినాకి నవీన్ మాట్లాడుతూ 14 టైర్ టిప్పర్ల లారీ ఓనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించిన అనుబంధ యూనియన్ నాయకులు అధ్యక్షులుగా కొనసాగేవారని తెలిపారు. గత పాలనలో బిఆర్ఎస్ అనుబంధ సంఘాల యూనియన్ నాయకులు అధ్యక్షులు గా వ్యవహరించారని, కాంగ్రెస్ పాలన లో కూడా వారే ఆధిపత్యం చేలాయిస్తూ వెల్ఫేర్ అసోసియేషన్ సొమ్మును కాజేస్తూ, లారీల ఓనర్ల మధ్య వివక్ష చూపుతూ, లారీలను కిరాయిలకు రానివ్వకుండా నిలుపుదల చేస్తున్నారని కొంతమంది లారీ ఓనర్లు స్థానిక ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేయడంతో నూతన కమిటీని ఎన్నుకొని లారీ ఓనర్లకు పారదర్శకంగా పనిచేయాలని సూచనలు చేశారని ఆయన మీడియాకు తెలిపారు. లారీ అసోసియేషన్ లో సభ్యత్వం కలిగినవి 60, లేనివి 30 లారీలు ఉండగా, కాంగ్రెస్ అనుబంధ ఐఎన్ టియుసి సంఘానికి అనుగుణంగా సభ్యత్వం కలిగిన ఓనర్లు 38 మంది సంతకాలు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ అధ్యక్షులు దుగ్గెంపూడి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఉపరితల గనుల నుండి భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా చేసేందుకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ల కు గత యూనియన్ నాయకులు వారి స్వలాభాల కోసం మా కష్టార్జితాన్ని తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టెండర్లు మారిన సమయంలో లారీ కిరాయి పెంచే ప్రయత్నం చేయకుండా డ్రైవర్ల కు మాత్రమే జీతాలు పెంచి ఒప్పందం చేసుకొని వచ్చారని మండిపడ్డారు. కిలో మీటర్, టన్నుకు కు రూ.6.38 పైసలు బొగ్గు కాంట్రాక్టర్ కు బిటిపిఎస్ చెల్లిస్తుంటే టిప్పర్ల ఓనర్లకు మాత్రం రూ.5.75 పైసలు చొప్పున చెల్లిస్తున్నారన్నారు. గతంలో మంచిర్యాల, భూపాలపల్లి, ఇల్లందు ప్రాంతాల నుండి 30 లారీల వరకు ఇక్కడి వచ్చి బిటిపిఎస్ బొగ్గు రవాణా చేసేవని వాటికి కూడా సమాన కిరాయి చెల్లించారని తెలిపారు. ఆ లారీలను ఇక్కడి ఓనర్లు కొనుగోలు చేయడంతో నాన్ లోకల్ లారీలు అంటూ వాటికి ఇచ్చే రూ.5.75 పైసల కిరాయి లో నుండి రూ.15 పైసలు తగ్గించి రూ.5.60 పైసలు చెల్లించడంతో ఆర్థికంగా చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తంచేశారు. సకాలంలో కిరాయి లు చెల్లించకపోవడంతో లారీల కిస్తీలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా కొత్తగా ఎన్నికైన ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కమిటీ పారదర్శకంగా లారీల ఓనర్ల కు సమాన కిరాయి చెల్లించేందుకు కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. టిప్పర్ల లారీ ఓనర్లకు గుత్తేదారులతో మాట్లాడి సకాలంలో కిరాయిలు చెల్లించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, నూతన ఐ.ఎన్.టి.యు.సి కమిటీ సభ్యులు శాంత కుమార్, నాగభూషణం, దేవేందర్, బనాకర్, సంజీవ్, మల్లేష్, చక్రవర్తి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఇది మధ్యతరగతి ప్రజలకు...

# ఊరట నిచ్చే బడ్జెట్

**మల్లాడి హర్షం**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 03సూర్య న్యూస్ :** 2025 – 26 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సబ్ కా సాత్ - సబ్ కా వికాస్ బడ్జెట్ అంటూ జనసేన నాయకులు మల్లాడి రాజేంద్రప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపొందించా రన్నారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని అన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఈ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.



# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి శూన్యం...సిపిఎం

**దేవనకొండ ఫిబ్రవరి 03సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అందులో కర్నూలు జిల్లా కి కేంద్రం మొండి చేయి చూపినదని సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్ విమర్శించారు.సోమవారం నాడు కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతు గత 11 సంవత్సరాలుగా రాష్ట్రానికి ఇదే అన్యాయం,తీవ్రమైన ద్రోహం చేస్తూ ఉందనీ గతంలో వైసిపి ప్రభుత్వం లో ను డబల్ ఇంజన్ సర్కారని చెప్పుకునే కూటమి ప్రభుత్వంలోనూ రాష్ట్రానికి మాత్రం అన్యాయమే జరుగుతుందని పేర్కొన్నారు తెలుగు ప్రజల మనోభావాలను కూటమీ ప్రభుత్వం దెబ్బతీస్తుందని ఎన్నో ఆశలతో కూటమీ ప్రభుత్వానికి భారీ విజయం ఇచ్చిన తెలుగు ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు విభజన హామీల అమలు , కడప ఉక్కు ఫ్యాక్టరీ ఊసు గాని వెనుక పడ్డ రాయలసీమ జిల్లాల సంబంధించి గాని ప్రాజెక్టుల నిర్మాణ విషయం గాని నూతన రైల్వే లైన్ నిర్మాణం మంత్రాలయం నుండి శ్రీశైలం మార్గం, కర్నూలు నుండి రాజధానికి ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ బడ్జెట్ లో లేకపోవడం రాయలసీమను విస్మరించడం తప్ప వేరొకటి కాదని, విద్యా వైద్యం,ఉపాధి ,గ్రామీణ, పట్టణ ప్రాంతలలో ఉపాధి కల్పన లో ఈ బడ్జెట్ నువ్వు ఉసేలేదని పేర్కొన్నారు ,ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ కు మరియు వెనుకబడిన రాయలసీమకు తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రమేష్, బలరాముడు ,బండ్లయ్య, కుమార్, మహేష్ ,రంగడు, రాముడు తదితరులు పాల్గొన్నారు.




# దస్తగిరి దాడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి :పులివెందుల డీఎస్పీ మురళి నాయక్**

**పులివెందుల ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** గత నెల 29వ తేదీన తొండూరు మండలం ఇనగనూరు గ్రామానికి చెందిన దస్తగిరి రెడ్డి పై జరిగిన దాడి కేసులో నలుగురు ముద్దాయిలకు గాను, ముగ్గురుని అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 29వ తేదీన ఇనుగనూరు గ్రామానికి చెందిన దస్తగిరి రెడ్డి అలియాస్ బాబు రెడ్డి సొంత పని నిమిత్తం పులివెందులకు రావడం జరిగిందని తన పని చేసుకుని తిరిగి గ్రామానికి వెళ్తున్న సమయంలో గ్రామ సమీపంలో అదే గ్రామానికి చెందిన మొరంరెడ్డి సమరసింహా రెడ్డి, మొరంరెడ్డి హరి కిషోర్ రెడ్డి అలియాస్ కిషోర్ కుమార్ రెడ్డి, మొరంరెడ్డి బాల ఓబుల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి దారిలో కాపు కాచి దాడి చేయడం జరిగిందని. ఈ దాడిలో దస్తగిరి రెడ్డి కి గాయాలు అయ్యాయని దస్తగిరి రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసుకు సంబంధించి కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పులివెందుల బి.మురళి నేతృత్వంలో పులివెందుల రూరల్ సీఐ రమణ ఆధ్వర్యంలో సింహాద్రిపురం ఎస్సై తులసి నాగ ప్రసాద్, తొండూరు ఎస్సై చిన్న ఓటన్న మరియు వారి సిబ్బంది సైదాపురం క్రాస్ రోడ్డు, పులివెందుల ముద్దనూరు మెయిన్ రోడ్డు తొండూరు మండలం వంతెన పైన ఉన్న ముగ్గురు ముద్దాయిలను గురించి సమాచారం రావడంతో సోమవారం ఉదయం సింహాద్రిపురం ఎస్ఐ, తొండూరు, పోలీసు స్టేషన్ ఇన్చార్జ్ నాగ తులసి ప్రసాద్ అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. విచారణ జరిపిన తర్వాత ఈ కేసులోని ఫిర్యాది, ముద్దాయిలు అందరూ తొండూరు మండలం ఇనగనూరు గ్రామానికి చెందిన వారేనని, అయితే ముద్దాయిలు తమ వ్యవసాయ పొలం లో వేసిన సుమారు రెండు సంవత్సరాలు క్రితం నాటిన సుమారు 350 చీనీ చెట్లకు కరువు పని బిల్లులు చేయించుకునే విషయమై, దస్తగిరి రెడ్డి, ముద్దాయిలకు మధ్య మనస్పర్ధలు ఏర్పడి, అరెస్ట్ కాబడిన ముద్దాయిల బంధువైన ఒక దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న నల్లచెన్నగారి భాస్కర్ రెడ్డి తొండూరు ఎంపీడీవో కార్యాలయంలో సదరు చీనీ చెట్లకు కరువు బిల్లులు విషయమై జనవరి 2.వ తేదీ అడిగినట్లు, దీనిపై ఫిర్యాది కి చెందిన వ్యక్తులు సదరు భాస్కర్ రెడ్డిని జనవరి 3 న తొండూరు లో కొట్టినట్లు, దీనికి సంబంధించి తొండూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినట్లు, దస్తగిరి రెడ్డి, ముద్దాయిల విషయంలో అడ్డుపడుతున్నాడని ముద్దాయిలు దస్తగిరి రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని, ముందుగా అనుకున్న ప్రకారం దస్తగిరి రెడ్డి 29. వ తేదీ ఉదయాన్నే తన పని మీద మోటార్ సైకిల్ పై పులివెందులకు పోయినాడని తెలిసి, ముద్దాయిలు ఇనుప రాడ్లతో పులివెందుల కు పోయి, ఫిర్యాది తిరిగి వస్తుండగా అదే అదునుగా భావించి పులివెందుల జేఎన్టీయూ కాలేజ్ వద్ద ముద్దాయిలు ఇనుప రాడ్లతో దాడి చేశారన్నారు. దీనికి సంబంధించి ఈ కేసులో మరో ముద్దాయి భాస్కర్ రెడ్డి ప్రస్తుతానికి పరారీ లో ఉన్నాడని అతని కోసం గాలిస్తున్నామని అన్నారు. త్వరలోనే అరెస్ట్ చేస్తామని తెలిపారు. అలాగే పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో 18 గ్రామాలను ఫ్యాక్షన్ గ్రామాలుగా గుర్తించామని. ఈ 18 గ్రామాలను ఏ,బి,సి,డి కేటగిరీలు గా గుర్తించి ఎ లో 2 గ్రామాలు, బి లో 6 గ్రామాలు, సి లో 4 గ్రామాలు, డీ లో 6 గ్రామాలు గుర్తించామన్నారు. ఈ గ్రామాలలో సంబంధించి కౌన్సెలింగ్ కూడా ఇస్తామని ఫ్యాక్షన్ జాడలే లేకుండా చేస్తామని ఆయన అన్నారు. మానవ ప్రాణానికి ఎటువంటి హాని కలిగించిన ఉపేక్షించేది లేదని, అలాగే సబ్ డివిజన్ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ వెంకటరమణ, సింహాద్రిపురం ఎస్ఐ నాగ తులసి ప్రసాద్, తొండూరు ఎస్సై పెద్ద ఓబన్న పాల్గొన్నారు.




సూర్య
మంగళవారం 04 ఫిబ్రవరి, 2025

### శ్రీ నలంద విద్యాసంస్థనందు...

## వసంత పంచమి వేడుకలు

**పామిడి ఫిబ్రవరి 2 సూర్య న్యూస్** పామిడి పట్టణంలోని బీసీసీ రోడ్ నందు ఉన్నటువంటి శ్రీ నలంద పాఠశాల నందు సోమవారం వసంత పంచమి ఘనంగా నిర్వహించారు.





మాఘ మాసంలో వచ్చే తొలి పండుగ వసంత పంచమి ఈరోజు చదువుల తల్లి సరస్వతీ దేవి ఆరాధనకు అనువైనది కనుక శ్రీ నలంద పాఠశాలలో కార్యక్రమాన్ని వేదమంత్రోచ్చారణలతో సరస్వతీ దేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థి మీద ఉండాలని అలాగే అజ్ఞానం అనే చీకట్లు తొలగిపోయి జ్ఞానం అనే వెలుగులు వెదజిల్లాలనే భావనతో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారికి అమ్మవారి ఆశీస్సులు అనుగ్రహం ఉండాలని పాఠశాల డైరెక్టర్ ఎండి రవి మాట్లాడుతూ రాబోయే రోజులు ఎవరు ఎంత స్థాయికి ఎదగాలన్న అక్షరాభ్యాసం చేసిన ప్రతి ఒక్కరూ ఏది సాధించాలన్నా ఏమి చేయాలన్నా అక్షరాభ్యాసం చేసిన ప్రతి గురువు పిల్లలకు మంచి చదువు రావాలని వేడుకుంటారు. ఎందుకంటే గురువు కూడా గతంలో అక్షరాభ్యాసం చేసిన వారే గనుక ప్రతి ఒక్కరూ కష్టపడి చదివితే సుఖంగా ఇంత ముందు ఏ ఒక్కరు కూడా దృష్టి పెట్టండని ఎండి రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మంచి మెజార్టీతో ఎమ్మెల్సీ అభ్యర్థిని...

## గెలిపించుకోవాలి : ఎమ్మెల్యే కాగిత

**పెడన ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఈనెల 27న జరగనున్న ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలుపొందించుకోవాలని, క్లస్టర్ ఇంచార్జిలు సూచించారు. సోమవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిల సమావేశానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఓటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను మంచి మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క నాయకుడు నాయకత్వ బాధ్యత వహించి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ప్రతి మండలంలో 30 మంది ఓటర్లకు ఒక ఇన్చార్జిని నియమించేలా మండల నాయకులు చూడాలని తెలిపారు. మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకుని ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సందర్భంగా నాయకులకు తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ప్రతి నాయకుడు ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలుపొందించుకునేందుకు బాధ్యత వహించాలన్నారు. అలాగే వాటర్ లిస్టులో ఉన్న గ్రాడ్యుయేట్లను తెలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసేందుకు కృషి చేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించి ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పంచకర్ల సురేష్, బిజెపి నాయకుడు పుప్పాల రామాంజనేయులు, కృత్తివెన్నుటిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీరావ్, బంటుమిల్లి టిడిపి మండల్ పార్టీ అధ్యక్షుడు కూనపురెడ్డి వీరబాబు, పెడన మండల పార్టీ అధ్యక్షుడు సేలపాటి ప్రసాదు,, గూడూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పోతన నరసింహస్వామి, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చే సాహితీ టైల్స్ మాల్ ప్రారంభం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** స్థానిక పట్టణం నందు రెండవ పోలీస్ స్టేషన్, బైపాస్ రోడ్డు నందు సోమవారం ఉదయం సాహితీ టైల్స్ మాల్ స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయలసీమలోని సు విశాలమైన విస్తీర్ణంలో అధునాతన టైల్స్ డిస్ప్లే కలిగిన షోరూం అన్నారు. షోరూమ్ యజమానులు కే శ్రీనివాసులు, కే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పైల్స్ మరియు గ్రానైట్ రంగంలో 20 సంవత్సరాలు అనుభవంతో టైల్స్ షో రూమ్ లో నిర్వహిస్తూ ఉన్నారు. ఈ షో రూమ్ లో ప్రముఖ నటి యాంకర్ రష్మీ గౌతమి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్రారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పుంగనూరు వంశీధర్ రెడ్డి, యువ నాయకుడు బచ్చల ప్రతాప్, చౌటుపల్లి రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి, మంచి శివ, చెన్నయ్య, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



### స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో

## వసంత పంచమి వేడుకలు

**యాడికి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చదువుల తల్లి సరస్వతీ దేవి పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్ మెంట్ నాగేంద్ర, ఇలాహి, రంగ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణం గా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమాంజలి, జ్ఞానేశ్వరీ,తహరున్, కుమారి, అమరావతి,ఉమాదేవి, అరుణ,రూప, రాజశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** కాకినాడ సాధారణ ప్రభుత్వ ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా డా.శైలజ ని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల, సత్యనారాయణ మాట్లాడుతూ" జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం సంధర్భంగా ఆరోగ్య సంరక్షణలో మహిళా వైద్యులు చేసిన అమూల్యమైన సేవలను గుర్తించడానికి అంకితం చేయబడింది అనిఅన్నారు. వైద్యపరమైన పురోగతి, రోగుల సంరక్షణ మరియు ప్రజారోగ్య మెరుగుదలకు అవిశ్రాంతంగా దోహదపడుతున్న దేశవ్యాప్తంగా ఉన్న మహిళా వైద్యులను స్మరించుకోవడానికి మరియు అభినందించడానికి ఇది మంచి రోజని అన్నారు . డా. యేరూష మాట్లాడుతూ ఈ రోజు వైద్య వృత్తిలో మహిళలు పురుషులకు ధీటు గా తమ వైద్య సేవలను సమర్ధవంతంగా నిర్వహించటం గర్వించదగ్గ విషయం అని అన్నారు.డా శైలజ మాట్లాడుతూ ప్రారంభ జాతీయ మహిళా వైద్యుల దినోత్సవాన్ని ఫిబ్రవరి 3, 2016న జరుపుకున్నారు అని 1849లో యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య పట్టా పొందిన మొదటి మహిళ అయిన డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ పవిత్రమైన తేదీని ఎంచుకున్నారని తెలిపారు. వైద్య వృత్తిలో ఉన్న మహిళలు, ఆరోగ్య సంరక్షణ రంగంలో భవిష్యత్ మహిళలకు మార్గం సుగమం చేయాలని సాంప్రదాయకంగా పురుషులు ఆధిపత్యం వహించే రంగాలలో లింగ అడ్డంకులను అధిగమించడం నుండి ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శక పరిశోధన మరియు అభివృద్ధి వరకు మహిళా వైద్యులు ముఖ్యమైనపాత్ర పోషిస్తున్నారు. ఎక్కువ మంది మహిళలను మెడిసిన్ తీసుకోవడానికి ప్రోత్సహించడానికి మరియు సమాజంలో సానుకూల మార్పులను ప్రేరేపించడానికి ఇది ఒక గొప్ప రోజు అని అన్నారు. ఈ కార్యక్రమం లో డా. శ్రీవల్లి డా. సిరాజ్ డా. నాగేంద్ర డా. చైతన్య భాను తదితరులు పాల్గొన్నారు.



## హలో మాదిగ ఛలో హైదరాబాద్

**లక్షల డప్పులు, వేల గొంతుల సభను జయప్రదం చేయండి**

**వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నేతలు**

**మణుగూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్:** ఎస్సి వర్గీకరణకు మద్దతుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు లక్షల డప్పులు, వేల గొంతుకలు హలో మాదిగ ఛలో హైదరాబాద్ ప్రదర్శన ను జయప్రదం చేయాలని భద్రాద్రి జిల్లా కార్యదర్శి కొమ్ము హుస్సేన్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యాలయంలో కొమ్ము హుస్సేన్ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు, వేల గొంతులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ లో ఎస్సి వర్గీకరణ వెంటనే అమలు చేసి 59 కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న జరిగే లక్షల డప్పులు, వేల గొంతులు ప్రదర్శనలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ, బోయళ్ళ నరసింహారావు మాదిగ, చిట్యాల రజిత మాదిగ, చెక్క రమేష్ మాదిగ, రాజు, మాట్ల బాబన్న మాదిగ, అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వర్లు మాదిగ, పొడుతూరి కళ్యాణి మాదిగ, మంద కృష్ణ మాదిగ, మోదుగు తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## పాలకుర్తి లో డెంగు కేసు నమోదు

**దేవనకొండ ఫిబ్రవరి 03సూర్య న్యూస్** మండల పరిధిలో ని పాలకుర్తి గ్రామంలో 16 సంవత్సరాల అమ్మాయికి డెంగ్యూ వ్యాధి సూచనలు జిల్లా అధికారుల సమాచారం మేరకు స్థానిక సబ్ యూనిట్ ఆఫీసర్ మరియు %ూఎజ%వైద్య సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ నాగరాజు సర్పంచ్ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు దోమల మందును పిచికారి చేయించడం జరిగినది. వ్యాధిగ్రస్తుని ఇంటి పరిసరాలు చుట్టుపక్కల శుభ్రం చేయించడం జరిగినది దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి మరియు పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలియజేశారు. ఇందులోమలేరియా అధికారి సాయిబాబా సూపర్వైజర్స్ రంగస్వామి హెల్త్ అసిస్టెంట్ రాజు ఏఎన్ఎం మరియు MLHP పంచాయతి సెక్రటరీ సర్పంచు పాల్గొన్నట్లు ఆయన తెలియజేశారు.





### ఎద్దుల బల ప్రదర్శన ఉపయోగించే స్థలాన్ని శుభ్రం చేయిస్తున్న

## టిడిపి నాయకులు కార్యకర్తలు

**టిడిపి ఆధ్వర్యంలో రైతు సంబరాలు**

**మహానంది జనవరి 03 సూర్య న్యూస్** మహానందిలో మహాశివరాత్రి సందర్భంగా మహానంది మండలం టిడిపి ఆధ్వర్యంలో రైతు సంబరాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహానంది లో ఎద్దుల బల ప్రదర్శన స్థలాన్ని శుభ్రం చేయడం జరిగింది. అదేవిధంగా వృషభ బల ప్రదర్శన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహానంది మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### నేటి నుండే అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి

## ఉత్సవాలు ప్రారంభం

**నేడు ఘనంగా అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి 68వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవాలు**

**ఏలూరు బ్యూరో/ గాలాయగూడెం జనవరి0 3 సూర్య న్యూస్** రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా చల్లని తల్లిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయ గూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలను ఫిబ్రవరి 4వ తేదీ నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇప్పటికే ఆలయం చుట్టూ భారీ విద్యుత్ లైట్ అలంకరణలు చిత్ర విచిత్ర ఆకర్షణగా ఉండే బొమ్మలతోపాటు భక్తి పార్వస్యం చెందేలా దేవతామూర్తుల ప్రతిమలు భారీ సెట్టింగులతో ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా త్రాగునీడితోపాటు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని మంగళవారం పసుపుతో అలంకరణ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



### ర్యాలీ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం పాల్గొన్న

## బండారు సంజీవ్

**ఆత్రేయపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ర్యాలీ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం ఏ వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అల్లం వరప్రసాద్ ఆధ్వర్యంలో, కేకే ట్రస్ట్ హాస్పిటల్ ఖసీం ఖాన్ బుద్ధుడు కంటి హాస్పిటల్, సజ్జ స్వాతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని కొత్తపేటఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు యువ నాయకుడు సంజీవ్ పాల్గొని ప్రారంభించారు.కంటి వైద్య రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ ర్యాలీ గ్రామ అధ్యక్షులు మెర్ల నాగయ్య, జనసేన పార్టీ ర్యాలీ అధ్యక్షులు బందెల గురవయ్య, నాగేశ్వరరావు, నాయకులు పెండం వెంకన్న, పాలంగి రవిచంద్ర, మద్దూరు రామకృష్ణ, కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వేములపాడు గ్రామంలో శ్రీ కాశీ భవాని శంకర ప్రతిష్ఠా మహోత్సవం


**యాడికి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని వేములపాడు గ్రామంలో నూతన శివాలయ ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ కాశీ భవానీ శంకరస్వామి సంప్రోక్షణ, శ్రీ మహా గణపతి భవానీ, సుబ్రమణ్య, వీరభద్ర, తేళ్ల భైరవ నాగత్రయ, నవగ్రహ నందీశ్వర, ద్వజస్థంభ, కళశ ( శిఖర ) ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అనే నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ప్రతిష్ట అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు ఆలయ కమిటీ వారు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.





## ఉత్తీర్ణత మాత్రమే మనకు జీవితం జోడాల

**తాళ్లపూడి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గజ్జరం గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందజేసిన జోడాల వెంకట్ మాట్లాడుతూ క్రమశిక్షణ మాత్రమే మన జీవితానికి విలువనిస్తుంది అని పదో తరగతి లో అందరూ ఉత్తీర్ణులు అవ్వాలంటే మీకు ఇవ్వ బడిన మెటీరియల్ లోని కనీసం నాలుగు మోడల్ పేపర్లు పూర్తిగా చదివి నట్లయితే తప్పక మీరు విజయం సాధిస్తారని అన్నారు గురువుల మాట విని తదనుగుణంగా నడిస్తే మన జీవితం ఎంతో ఉన్నతంగా ఉంటుంది అని అన్నారు మీ ఉత్తీర్ణతా శాతాన్ని బట్టి స్కూల్లో పిల్లల యొక్క సంఖ్య పెరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించి నట్లయితే మన స్కూల్ కి, గ్రామానికి మండలానికి మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మోహన్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అల్పాహారం అందిస్తున్న ఏఎస్ఓ జోడాల వెంకట్ అభినందనీయులు అని ఇదే సంవత్సరం నవోదయ, 10 వ తరగతి మెటీరియల్ మోడల్ పేపర్లు అందించారు అని మీకు ప్రత్యేక అభినందనలు దన్యవాదములు అని అన్నారు. సీనియర్ టీచర్ వర ప్రసాద్ మాట్లాడుతూ తన సోషల్ కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న ఏ.ఎస్ . ఓ జోడాల వెంకట్ అభినందనీయులు మరియు ఆదర్శ ప్రాయుడు అని పిల్లలందరి తరుపున , ఉపాధ్యాయుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పి.డి , టీచర్స్,స్టూడెంట్స్, పోచవరం గ్రామ రెవెన్యూ సహాయకుడు నాగరాజు పాల్గొన్నారు.





## లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో జన విజ్ఞాన వేదిక వారి సహకారంతో

# మోటివేషన్ తరగతులు

**యాడికి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని రాయల చెరువు సమీపంలోని ఆదర్శ పాఠశాల నందు సోమవారం మోటివేషన్ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జన విజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి ఇస్మాయిల్ , రాష్ట్ర గాయకులు రామదాసు హాజరయ్యారు. ముందుగా అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ ఇస్మాయిల్ లాంటి గొప్ప వ్యక్తి ఈరోజు మీ ముందుకు వచ్చి, మీలో మార్పులను తీసుకురావడానికి ఇక్కడికి రావటం చాలా గర్వకారణం అని, ఇస్మాయిల్ మాటలతో ప్రేరణ పొంది విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథి అయినటువంటి ఇస్మాయిల్ మాట్లాడుతూ. ఈ ప్రపంచంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు మించిన గొప్ప హీరోలు ఎవరూ ఉండరని, తల్లిదండ్రులు నిరంతరం పిల్లల భవిష్యత్తుకై, రాత్రి అనకా,పగలు అనక కష్టపడుతూ, మీ అభివృద్ధి వారి అభివృద్ధిగా అనుకొని జీవిస్తున్నారని అలాంటి తల్లిదండ్రులని మీరు ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఇష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలని, అలాగే ఇప్పుడున్న యువత సోషల్ మీడియా ద్వారా చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ చిన్న వయసులోనే జీవితాలను నాశనం చేసుకుంటున్నారని కాబట్టి సోషల్ మీడియాని అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించుకుని, అభివృద్ధి కొరకై వాడాలని సూచించారు. అనంతరం లయన్ కులశేఖర్ నాయుడు మాట్లాడుతూ.. మన రాయలసీమ వెనుకబాటుతనానికి నీరు లేకపోవడం సమస్య కాదని, మాట్లాడకపోవడం, సమస్యలు వచ్చినప్పుడు పోరాటం చేయకపోవడం వల్లనే వెనకబడుతున్నామని కావున విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఈ సంవత్సరము పాఠశాల నందు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు వారి పెదనాన్న జ్ఞాపకార్థం అందజేస్తానని తెలిపారు. రాయలచెరువు లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు రవి ప్రసాద్ మాట్లాడుతూ..ఎంతో చక్కగా క్రమశిక్షణతో అభివృద్ధి చెందాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మారుతి మాట్లాడుతూ.. రాయల చెరువు లయన్స్ క్లబ్ సభ్యులు ప్రతి సంవత్సరము మా పాఠశాల నందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం చాలా గొప్పతనం అని,లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈ తరగతుల వలన మాలో ఎంతో మార్పు కలిగిందని, కచ్చితంగా మీ అందరి మాటలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వికాస్ స్కూల్ కరస్పాండెంట్ లయన్ రామకృష్ణ , లయన్ రాజశేఖర్, లయన్ రామకృష్ణ, లయన్ అల్లా బకాష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇది మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చే బడ్జెట్

**19 వార్డ్ కోడూరు జగదీష్**

**నంద్యాల ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** 2025 – 26 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సబ్ కా సాత్ – సబ్ కా వికాస్ బడ్జెట్ అన్నీ హర్షం వ్యక్తం చేసిన 19 వార్డు ఇంచార్జ్ జగదీష్



మాట్లాడుతూ రైతులు, మహిళలు, మధ్యతరగతి,యువత ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ రూపొందించారన్నారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు.రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు.5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని అన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఈ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## హిందూపురం మున్సిపల్ చైర్మన్

# టీడిపి కైవసం

**హిందూపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** స్థానిక మున్సిపల్ ఎన్నికలు ఉత్కంఠ నడుమ వైసిపి టిడిపి మధ్య హోరా హోరిన చైర్మన్ ఎన్నిక సోమవారం జరిగింది. హిందూపురం మున్సిపల్



చైర్మన్ గిరి టీడిపి దక్కించుకుంది. టిడిపి తరఫున 21 మంది కౌన్సిలర్లు వైసీపీ తరఫున 14 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు ఎన్నికకు దుమ్మకొట్టారు. 21 మంది టిడిపి కౌన్సిలర్లు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో కలిపి 23మంది టిడిపి బలపరిచిన డి.ఈ రమేష్ కుమార్ ను 22వ మున్సిపల్ చైర్మన్ గా చేతులెత్తి ఎన్నుకోవడం జరిగింది.వైసిపి బలపరిచిన లక్ష్మికి 14 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఆరవ వార్డు కౌన్సిలర్ డి.ఈ.రమేష్ కుమార్ చే ప్రమాణ స్వీకారం చేయించారు.నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ నందమూరి బాలకృష్ణకు ఎంపీ పార్థసారథి కు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో హిందూపురం మున్సిపాలిటీకి వందలాది కోట్లు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సిమెంట్ రోడ్లు, రోడ్ల విస్తీర్ణ పనులను శరవేగంగా పూర్తి చేస్తామన్నారు.

# బుచ్చి వైస్ ఛైర్మన్లు టిడిపి వశం

## కింగ్ మేకర్ గా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

### వైస్ ఛైర్మన్లుగా గెలుపొందిన టిడిపి బలపరిచిన యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్

### ఇది ముఖమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలన విజయం..పదవులు రాని వారు నిరుత్సాహ పడొద్దు...ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**బుచ్చిరెడ్డిపాలెం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఉత్కంఠభరితంగా మారిన బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి వైస్ చైర్మన్ల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన 8 వార్డు కౌన్సిలర్ పఠాన్ నస్రీన్ ఖాన్, 9 వ వార్డు కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్ రెడ్డి వైస్ చైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు వున్న బుచ్చి నగర పంచాయతీలో టిడిపి బలపరిచిన పఠాన్ నస్రీన్ ఖాన్, యరటపల్లి శివకుమార్ రెడ్డి వైసిపి వైస్ చైర్మన్ అభ్యర్థులు కందుకూరు యానాది రెడ్డి, ప్రమీలమ్మలపై 14 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి ఎల్ శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యురాలి హోదాలో తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.బుచ్చి నగర పంచ్వాయతిలో వైస్ చైర్మన్ల గెలుపును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి విజయంగా అభివర్ణించారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అమలు చేస్తున్న చంద్రబాబు నాయుడు జనరంజక పాలనకు





ఆకర్షితులై బుచ్చి వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ వైపు అడుగులేశారన్నారు. ప్రజలతో మమేకమై పని చేసి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో చొరవ చూపాలని గెలుపొందిన వైస్ చైర్మన్లకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ప్రజలకోసం పని చేసి పదవులకు వన్నె తేవాలని వైస్ చైర్మన్లుగా ఎన్నికైన యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్ కు సూచించారు.బుచ్చి పట్టణ అభివృద్ధి దిశగా అడుగులేయాలని కోరారు. పదవులు రాని వారు నిరుత్సాహ పడవద్దని అర్హులకు తప్పక న్యాయం చేస్తానని హామీ యిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికై తాను నిత్యం అందుబాటులో వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చి నగర పంచాయతి చైర్పర్సన్ మోర్ల సుప్రజ, తెలుగుదేశం నాయకులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, యర్రంరెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, అడపాల అనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బయ్య మాస్టారు కుటుంబానికి అండగా ఉంటానని

# భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే

**గన్నవరం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** గన్నవరం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి మరియు మాదలవారిగూడెం గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి కూచిపూడి సుబ్బయ్య



(మాష్టారు) సోమవారం ఉదయం రామవరప్పాడు రింగ్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఈ ఘటన టిడిపి శ్రేణులను మరియు ఆయన కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచింది. సమాచారం తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు హుటాహుటిగా మాదలవారిగూడెం గ్రామానికి వెళ్లి సుబ్బయ్య పార్థీవదేహాన్ని సందర్శించారు. ఆయనకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సుబ్బయ్య గారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు. కూచిపూడి సుబ్బయ్య (మాష్టారు) అకాలమరణం గన్నవరం నియోజకవర్గ టిడిపి శ్రేణులను శోకసంద్రంలో ముంచిందన్నారు. సుబ్బయ్య మాస్టారు కుటుంబాన్ని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు.

## రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం

**కౌన్సిలర్ కేత లోకేష్**

**ధర్మవరం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ధర్మవరం పట్టణం రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణానికి చెందిన కీర్తిశేషులు. కేత యశోద గారి జ్ఞాపకార్థంగా



కేత లోకేష్ 16వ వార్డు కౌన్సిలర్ సహకారంతో ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ్రయులకు అన్నదాన చేయడం జరిగింది. ఈ సంధర్భంగా కౌన్సిలర్ కేత లోకేష్ మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పదనం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. అదేవిధంగా ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత కెతా లోకేష్ వారి కుటుంబ సభ్యులు ట్రస్టు ద్వారా వారి కుటుంబ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు కూడా మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు. అన్నదానానికి, రక్తదానం కి చేయాలనుకున్నవాళ్లు 9391553146. 97311 35903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని కన్నా వెంకటేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం శ్రీనివాసులు. ట్రస్టు సభ్యులు కన్నా వెంకటేష్, ఉదయ్, జయ ప్రకాష్, జయ శంకర, శంకర, తాతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రైతు సంఘం

# నూతన కమిటీ ఎన్నికలు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 3 సూర్య న్యూస్** మండలంలోని వాల్మీకి కల్యాణ మండపం నందు రైతు సంఘం నూతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి , రైతు సంఘం సి మల్లికార్జున హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సమస్యలు పట్టించుకొనే నాయకులు లేరని హంద్రీనివా కాలువ లైనింగ్ పనులు ఆపాలని రైతు భరోసా పెట్టుబడి సహాయం వడ్డీ లేని రుణాలు రైతులకు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరారు అలాగే మండల రైతు సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది నూతన కమిటీ మండల రైతు సంఘం కార్యదర్శి వెంకటరాముడు, అధ్యక్షులు దండువారిపల్లి సాకే భాస్కర్, ఉపాధ్యక్షులు తిప్పయ్య, నారాయణ స్వామి, రైతు సంఘం సహాయ కార్యదర్శి భాషా,జాయింట్ సెక్రటరీ వెంకటేష్ ,సర్థం ,దండువారిపల్లి తిరుపయ్య ,కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున ,శింగనమల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణ స్వామి, కౌలు రైతుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ రాము, కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, మండల కార్యదర్శి మాద్రిస్వామి, శింగనమల నియోజకవర్గరైతు సంఘం కార్యదర్శి బండి రామక్రిష్ణ , వృత్తిదారుల జిల్లా కార్యదర్శి సి. హరికృష్ణ. డిహెపిఎస్ నాయకులు బండారు రామాంజినేయులు, పుట్లూరు మండల కార్యదర్శి గోపాల్ ,సహాయ కార్యదర్శి తిరుపతయ్య ,మహిళా సమాఖ్య నాయకురాలు ఆమినమ్మ, చిన్న తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి మురళి మోహన్ కు అభినందనలు

**కొత్తపేట ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** కొత్తపేట డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మురళీమోహన్ ను పలువురు అభినందనలు తెలుపుతున్నారు. సోమవారం కోకో పెడ్ చైర్మన్



అరిగెల బలరాం, మాజీ జెడ్పిటిసి రెడ్డి రామకృష్ణ, రెండు రాష్ట్రాల వినియోగదారుల జేఏసీ సభ్యులు సత్తిరాజు, ఆదిత్య కిరణ్, గుబ్బల మూర్తి, తమ్మన సాయి ప్రసాద్, గమిడి శ్రీను, మట్టబాలు, భీమేశ్వరరావు కొత్తపల్లి సూరిబాబు తదితరులు డీఎస్పీ కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు.డిఎస్పీగా కొత్తపేట బదిలీ కాబడిన సుంకర మురళీమోహన్ గతంలో కొత్తపేట ఎస్.ఐ గా అందరికీ సుపరిచితులు కావడంతో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# బిజేపీ మంత్రులు, ఎంపీలు రాజీనామా చేయాలి

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చవితి ప్రేమ చూపుతున్న మోడీ...బిజేపి పై మడ్డిపడిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ శనివారం ప్రకటించిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని, అందుకు నైతిక బాధ్యత వహిస్తూ బిజేపి మంత్రులు, రాష్ట్ర ఎంపీలు రాజీనామా చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం (ఎమ్మెల్యే క్యాంపు) ప్రజా భవన్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ గా వచ్చి అంబేద్కర్ విగ్రహం ముందు బైఠాయించి ప్లకార్డుల చేతబూని బిజేపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఆందోళనలు వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించక పోవడంతో కాంగ్రెస్ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో మోదీ ప్రభుత్వం చవితి తల్లి ప్రేమ చూపిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని బధనం చేయాలని బిజేపి ప్రభుత్వం విభజన హామీలు కూడా అమలు చేయడం లేదన్నారు. రాష్ట్రంలో బీజేపికి 8 మంది ఎంపీలు ఇచ్చిందని అయిన మోదీ



మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రానికి ఢిల్లీ, బీహార్ ఎన్నికలు కన్పిస్తున్నాయి తప్పా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కన్పించడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, మిగతా మంత్రులు పలుమార్లు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అడిగిన కేటాయించలేదన్నారు. దేశంలో నిరుద్యోగులు పెరుగుతున్న, పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల ఊసేలేదన్నారు. రైతులకు కూడా మద్దతు ధర ప్రకటించక పోవడంతో దేశంలోని రైతులు ఆందోళన చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు మిగతా రాజకీయ పార్టీలు కలిసి రావాలని, ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## సిరిగిరెడ్డి చిన్నపురెడ్డి నేత్రదానం
# ఇద్దరు అంధులకు చూపు

**వేంపల్లి ఫిబ్రవరి 3 సూర్య న్యూస్:** మండలం లో టీ. వెలమవారి పల్లి గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి చిన్నపురెడ్డి (80 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారులు



చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కుమార్తె సుధారాణి, అల్లుడు శివరామి రెడ్డి, కోడళ్ళు గంగా ప్రసాదమ్మ, శివ కుమారి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలసి పోయే నేత్రాలు దానం చేసేందుకు 9866727534 లేదా 7093204537 లకు సంప్రదించి నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి అంధ రహిత సమాజం కోసం పాటు పడవలసిన అవసరం ఎంతైనా ఉందని, నేత్రదానం చేసేందుకు వయసు పరిమితం కాదని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఏ వయసు వారు మరణించిన వెంటనే దగ్గర లోని నేత్ర సేకరణ కేంద్రం వారిని సంప్రదించి నేత్రదానం చేసినట్టు అయితే ఒక వ్యక్తి నుండి సేకరించిన నేత్రాలు ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యాన్ని ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# చైర్మన్ ఎన్నికకు సర్వం సిద్ధం

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నందిగామ చైర్మన్ ఎన్నికకు బాబు జగ్జీవన్ రామ్ భవన్లో మున్సిపల్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎటువంటి



గొడవలు జరగకుండా ఏసీపీ తిలక్, సీఐ. నాయుడు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. టీడీపీ బలం 13, జనసేన 1 కౌన్సిలర్, వైసీపీ నలుగురు కౌన్సిలర్స్తో ఉదయం 11 గంటలకు చైర్మన్ ఎన్నిక జరగనుంది. చైర్మన్ రేసులో శాఖమూరి. స్వర్ణలత, కామసాని. సత్యవతి, యేచూరి. రత్నకుమారి ఉన్నారు. ఎవరికి చైర్మన్ పదవి వర్తించినా మిగత ఆశావాహులు మాత్రం ప్రభుత్వ విప్ మరియు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికి మద్దతుగా నిలిచి వారు నిర్ణయించిన వారికే ఆశావాహులు మద్దతు తెలపాలని ఎటువంటి అభివేదాలు పెట్టుకోకుండా చైర్మన్ కు సహకరించాలని నందిగామ పట్టణ తెదేపా పార్టీ కార్యకర్తల కోరారు.

## వాగ్దేవి హై స్కూల్లో సరస్వతి పూజ,
# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**యాడికి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని గుత్తి రోడ్డులో గల వాగ్దేవి హై స్కూల్లో వసంత పంచమి సందర్భంగా సరస్వతీ పూజ, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం






ఘనంగా నిర్వహించారు. వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయల చెరువు పూజారి హరి స్వామి ఈ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని దాదాపు 76 మంది పిల్లలు ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని, బాసర వెళ్లే అక్షరాభ్యాసం చేయించుకోలేని వారు. ఇక్కడ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం చేయించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని పిల్లల తల్లిదండ్రులు తెలియజేశారు.

## లేపాక్షి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను
# ఆహ్వానించిన చైర్మన్

**హిందూపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండల కేంద్రంలో ఈనెల 25,26వ తేదీన నిర్వహించే బ్రహ్మోత్సవాలకు స్థానిక




ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను సోమవారం ఆలయ చైర్మన్ రమానంద మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలయ్య మాట్లాడుతూ లేపాక్షి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రపంచ సిద్ధించిన లేపాక్షిలో జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి మహాశివరాత్రి ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో చైర్మన్ రమానందం ను దుశాలవలతో గావించారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

## మనమిత్ర ద్వారా పౌర సేవలు అందించండి...పిజిఆర్ఎస్ కు 198 దరఖాస్తులు...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సేకరిస్తున్న సర్వే పగడ్బందీగా నిర్వహించి నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో 17 శాఖలకు సంబంధించిన ప్రభుత్వ ఆస్తులను జియో ట్యాగింగ్ చేసి ఫోటో అప్లోడ్ చేయడంతో పాటు సంబంధిత వివరాలను నమోదు చేయాలన్నారు. అలాగే హౌస్ హోల్డ్ డేటాను కూడా పక్కాగా జియో కోఆర్డినేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. మనమిత్ర వాట్సాప్ గ్రూపు ద్వారా 161 పౌర సేవలను అందించేందుకు సచివాలయం సిబ్బంది సమాయత్తం కావాలన్నారు. ప్రతి సెక్రటేరియట్ నుండి ఒక సర్వీస్ అన్న వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రభుత్వం ప్రజలకు అత్యున్నత సేవలు అందించేందుకు మన మిత్ర వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసిందని అధికారులందరూ సమర్ధవంతంగా పనిచేస్తూ ముమ్మర సేవలను అందించాలన్నారు. అసంఘటిత కార్మికులను ఈ – శ్రామ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ నిమిత్తం 7 లక్షల లక్ష్యాన్ని కేటాయించిందని వచ్చే సోమవారం లోగా 2 లక్షల కార్మికులను నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం 2,156 యూనిట్ల లక్ష్యాన్ని





కేటాయించారని ఈమేరకు అర్హులైన వ్యక్తులు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో రెవెన్యూ, రీసర్వే కు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్న నేపథ్యంలో నిర్ణీత కాల పరిమితిలోగా ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు...**

1)నంద్యాల పట్టణ వాస్తవ్యురాలు పద్మావతమ్మ పట్టణ శివారు ప్రాంతంలోని ఉడుమాలపురం గ్రామంలో సర్వే నంబర్ 532/3 ప్లాట్ నెం. 185 నివేశిన ఇంటి స్థల పట్టాను మేదరి సంఘం సభ్యులు బెదిరించి తీసుకెళ్లారని సంబంధిత పట్టాను తనకు ఇప్పించవలసిందిగా కోరుతూ జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించుకున్నారు. 2)రుద్రవరం మండలానికి చెందిన రవి కుమార్ తన తండ్రిని 2019లో బోయ రాంపుల్లయ్య అనే వ్యక్తి దాడి చేసి కులం పేరుతో అవమానించాడని అతనిపై పోలీస్ కేస్ ఫైల్ చేసామని అయినప్పటికీ 2023లో మా తండ్రి గారిని హత్య చేశారు. చట్ట ప్రకారం మాకు రావాల్సిన పరిహారం, ఉద్యోగం, పెన్షన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. 3)నంద్యాల మండలం ఎన్.కొత్తపల్లి గ్రామ వాస్తవ్యుడు శివ ప్రసాద్ రెడ్డికి సర్వే నంబర్ 1371/3 లో కొంతమేర స్థలం ఎన్ హెచ్ 167 హైవే కు వెళ్లినదని సంబంధిత స్థలం వక్ఫ్ బోర్డులో ఉన్న కారణంగా నష్టపరిహారం అందలేదని వక్ఫ్ బోర్డు నుండి తొలగిస్తే 167 హైవే వారు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 198 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## సత్తెమ్మ తల్లి ఉత్సవాలకు డిఎస్పి ని
# ఆహ్వానించిన ఉత్సవ కమిటీ

### ఘనంగా నిర్వహిస్తున్న వాడపాలెం సత్తెమ్మ తల్లి సంబరాలు

**కొత్తపేట ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** వాడపాలెం గ్రామంలో జరుగుతున్న సత్తెమ్మ తల్లి ఉత్సవాలకు కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ ను సత్తెమ్మతల్లి ఉత్సవ కమిటీ



సభ్యులు ఆహ్వానించారు. వాడపాలెం గ్రామంలో ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్వహించే ఉత్సవాలను ఉత్సవ కమిటీ గ్రామస్తులు సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెల ఒకటవ తేదీ నుండి ప్రారంభమై 15వ తేదీ వరకు సంబరాలు జరుగుతాయి. ఉత్సవాలలోని మూడు దినాలు 7, 9, 12 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. 7 వ తేదీ సాయత్రం భారీగా బాణసంచా కాల్పులు 9 వ తేదీ ఉదయం భారీ అన్న సమారాధన, సాయత్రం వివిధ రంగాలకు చెందిన 1500 మంది కళాకారులుతో బ్రహ్మాండమైన ఊరేగింపు. 12 వ తేదీ జబర్దస్త్ టీం వారిచే ప్రోగ్రాం ఏర్పాటు ఇప్పటికే ప్రారంభమైన ఉత్సవాలలో ప్రతిరోజు ఉదయం సాయంకాలం వివిధ కార్యక్రమాలు జరుగుతున్నట్లు ఉత్సవ కమిటీ వారు తెలిపారు. ఘనంగా నిర్వహిస్తున్న సత్తెమ్మ తల్లి ఉత్సవ కమిటీని డిఎస్పి మురళీ మోహన్ అభినందించారు. చింతపల్లి బాలు, సింగిరెడ్డి గోవింద్ స్వామి,కట్ట శ్రీను, బండారు పెద్ద వెర్రియ్య (చిట్టిబాబు), బండారు రాజేష్, కడియం భాస్కరరావు, గుబ్బల మూర్తి, తమ్మన సాయిప్రసాద్, శ్రీకాకుళపు బంగారం తదితరులు ఆహ్వానించిన వారిలో ఉన్నారు.

## కొర్రపాడు గురుకుల పాఠశాల నందు బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించిన
# డాక్టర్.ఆర్.వినోద్ కుమార్

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్రపాడు గ్రామం నందు గల గురుకుల పాఠశాల లో వైద్యాధికారి డా. ఆర్ . వినోద్



కుమార్ ఆద్వర్యం నందు పాఠశాల బాలికలకు వైద్య పరీక్షలు జిరిపి చిరువ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది. మరియు కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గత నెల 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ప్రతి గ్రామం నందు స్పర్శ కార్యక్రమం కుష్ఠ వ్యాధి అవగాహన కార్యక్రమం జరుగునని అన్నారు. మహాత్మ గాంధీ ఆశ్రమం నందు కుష్ఠ వ్యాధి గ్రాస్తులకు తన చేతులతో శుభ్రం చేస్తూ, వారికి ఆహరం తినిపిస్తూ సేవలు చేశారు. కావున ప్రతి ఒక్కరూ కుష్ఠ వ్యాధి గ్రాస్తుడి పై వివక్షత చూపారాదనీ, కుష్ఠ వ్యాధి అంటువ్యాది కాదని, ఇది ఒక మైకోబ్యాక్తిరియం లేప్రై బ్యాక్తిరియా వల్ల ఒకరి నుంచి ఒకరికి గాలి ద్వారా వచునని,వారిపై ప్రేమగా మెలగాలని,.. ప్రజలందరూ శరీరం నందు స్పర్శ లేని మచ్చలు,రాగిరంగు కల మచ్చలు,పాలిపోయిన మచ్చలు మరియు దురద లేని మచ్చలు కొరకు పరీక్షించుకోవాలని, , అలాంటి మచ్చలు ఉన్న వారు వెంటనే ఆయుష్ మాన్ ఆరోగ్య మందిర్ కు గాని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు గాని రావాలని,తెలుపుతూ కుష్టు వ్యాధి రహిత సమాజం గా ప్రతి గామన్ని చేయాలని,కుష్టు వ్యాధి ని త్వరగా గుర్తించిన ఎడల వారికి ఎం డి టి చికిత్స ఇవ్వడం జరుగుతుంది. కుష్టు వ్యాధి లో రెండు రకాలని మొదటి రకం ఎంబీ%జ%అని వీరికి సంవత్సరం చికిత్స ఇవ్వాలని, రెండవ రకం పిబి అని వీరికి ఆరు మాసాల చికిత్స ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి . మోహన్ బాబు, సామాజిక ఆరోగ్య అధికారి వారు, ఎం . పర్వీన్ హెచ్ ఈ ,సూపర్వైజర్ కేశవయ్యా , ఎస్ .రామలక్ష్మి ఏఎన్ఎం , హెల్త్ అసిస్టెంట్స్ రాజేంద్ర ప్రసాద్,హరిత,రాములమ్మ ఆశాలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను...
# పకడ్బందీగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి మాల్ ప్రాక్టీస్ లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డిఐఈఓ సునీత, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సంబంధిత పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ లకు డిప్యూటీ తాసిల్దారులను కేటాయించాలని డిఆర్ఓ ను ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న 64 పరీక్షా కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఏర్పాటు చేయాలని డిఎంఅండ్హెచ్ఓ ను ఆదేశించారు. సంబంధిత పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 14,274 మంది జనరల్ విద్యార్థులు, 1418 ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 15,692 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ కు సంబంధించి 12,271 మంది జనరల్ విద్యార్థులు, 1129 మంది ఒకేషనల్ విద్యార్థులు కలిపి మొత్తం 13,400 విద్యార్థులు హాజరవుతున్నారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్, తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించడంతోపాటు ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 5 నుండి 20 వ తేదీ వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలకు కూడా ఏర్పాట్లు




చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చేందుకు నిర్ణీత వ్యవధిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల సమీపాలలో జిరాక్స్ మిషన్లను మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కార్పొరేట్ల సేవలో పరితపిస్తున్న

# బిజెపి ప్రభుత్వం

### సిపిఎం పార్టీ వత్సవాయి మండల కార్యదర్శి

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** జిల్లాలోని జగ్గయ్యపేట నియోజకవర్గం ,వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పాత్రులను దహనం



చేశారు. ఈ సందర్భంగా బి.రాము మాట్లాడుతూఇది పేదల బడ్జెట్ కాదు, కార్పొరేట్లకు మరింత దోచు పెట్టేలాగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఉందని ప్రజలకు అత్యంత కనీస అవసరాలు అయినా ఆహారం,విద్య, వైద్యం పథకాలకు సరైన నిధులు కేటాయించకుండా కోతలు పెట్టారని, దేశంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ విస్తారమైన ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్ కంటే నిధులను తక్కువ కేటాయించారని, వికసిత భారత్, మేకిన్ ఇండియా అని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ అంటే నిధులు తగ్గించడమేనా, వికసిత భారత్ అంటే పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేయడమేనా, వికసిత భారత్ అంటే ప్రజలను మరింత పేదవాళ్లుగా చేయటమా, ఇప్పటికైనా బడ్జెట్లో విద్యా వైద్యం ఉపాధికి హామీ పథకానికి నిధులు ఎక్కువగా కేటాయించాలని విభజన చట్ట ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలని, జాతీయ విద్యాసంస్థలైన త్రిపుల్ ఐటీ ,ఎన్ఐటి, ఐఏఎం, పెట్రోల్ యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీలకు నిధులు కేటాయించలేదని వెంటనే నిధులు కేటాయించాలని మహిళల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతికి అప్పుగా కాకుండా నిధులు ఇవ్వాలని విజయవాడ మెట్రో ప్రాజెక్టు నిధులు కేటాయించాలని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు వేసి నిధులు కేటాయించాలని బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయం చేసిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఏమి మాట్లాడలేదని వారు ఇప్పటికైనా మేల్కొని రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించేలాగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తమ్మినేని రమేష్, కే.కొండయ్య, కే.చిన్న వెంకటీ, నాయకులు టి.రాంబాబు కె.నాగరాజు, ఎ.మల్కార్జున రావు, ఎ.యాదగిరి ఆర్.వెంకటీ,ఎం.రామచంద్రారావు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఓ గా రాజు నాయక్ బాధ్యతలు స్వీకరణ



**దేవనకొండ ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలో జాతీయ ఉపాధి హామీ పథక ఏపీవోగా రాజు నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీవో కృష్ణమూర్తి ఆదోనికి బదిలీ కావడంతో కొన్ని రోజులపాటు ప్లాంటేషన్ అధికారి రత్నం ఇన్చార్జి ఏపీవో గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా స్థాయి ఉపాధి హామీ పథక అధికారుల ఆదేశాల మేరకు వెల్దుర్తి మండలం నుండి రాజునాయక్ దేవనకొండకు ఏపీఓగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులు కల్పించి వలసల నివారణకు తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఫారెస్ట్ పరిధిలో ప్రపంచ చిత్తడి

# నేలల దినోత్సవం


**తూర్పు గోదావరి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఇందుకూరు రేంజ్ పరిధిలోని ఈ ఎం సి చెక్ పోస్ట్ గొందూరు బోటింగ్ పాయింట్ పురుషోత్తపట్నం వద్ద చిత్తడి నేల మీద



అవగాహన కార్యక్రమం. జరిగింది. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ కొండలరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 2 ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా పర్యావరణ సంబంధిత వేడుక , ఇది భాగం 1971 సంవత్సరం నాటిది, అనేక మంది పర్యావరణవేత్తలు చిత్తడి నేలల పట్ల రక్షణ మరియు ప్రేమను, పునరుద్ఘాటించటానికి సమావేశమయ్యారు ఇవి నీటి పర్యావరణ వ్యవస్థలు మరియు ఇతర జీవులను కలిగి ఉన్న నీటి పర్యావరణ వ్యవస్థలు మరియు నీరు మాత్రమే కాకుండా పర్యావరణ ఆరోగ్యాన్ని సమృద్ధిగా అందిస్తాయి. ఫిబ్రవరి 2, 1971న జరిగింది.ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని జరుపుకుంటున్న పిల్లలు ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం 1997 వరకు జరుపుకోనప్పటికీ, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండవ రోజున జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో బోట్ లో ప్రయాణం చేసే టూరిస్టులకు చిత్తడి నెలలు యొక్క ఉపయోగాలు వాటి యొక్క విలువ ను సమగ్రంగా వివరించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోటింగ్ పాయింట్ చుట్టుపక్కల గల పెరిగిపోయిన ప్లాస్టిక్ ను ఈరోజు స్వచ్ఛందంగా పరిసరాలను ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు తీసివేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇందుకూరు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బీఫారం అందజేసినందుకు కృతజ్ఞతలు

**హిందూపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని పురం మున్సిపాలిటీ మూడవ వార్డ్ కౌన్సిలర్ అయినటువంటి లక్ష్మీ మహేష్ గౌడ్ అనే నాకు



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి బి ఫారం అందజేసినందుకు ఆమె సోమవారం పత్రిక ముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా మాజీ మంత్రి పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి కి పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి రెడ్డికి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అక్కకు హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ దీపిక వేణు రెడ్డి కి నిరంతరం నా వెంట నడిచిన వారందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడే రథసప్తమి,సూర్యజయంతి

**పెదపూడి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** కలియుగ ప్రత్యక్షదైవంగా భక్తులు కొలుచుకునే శ్రీ సూర్యభగవానుని జయంతి నేడే, అలాగే రథసప్తమి కూడా. హిదువులు మాఘశుద్ధ సప్తమి రోజున రథసప్తమిని అంగరంగవైభవంగా జరుపుకుంటారు. సూర్యభగవానుడు వేరు సూర్య గ్రహము వేరు. ఈ రెండింటిని అన్వయించి పూజించడం మన పూర్వీకుల అనాగరికతకు అద్దం పడుతుంది. సూర్యగోళము మండుతున్న అగ్నిగోళం... సూర్యభగవానుడు కన్యపుమహాముని కుమారుడు తేజోవంతుడు భార్యా, బిడ్డలు ఉన్న దేవతామూర్తి, రథసప్తమి, సూర్యజయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్నిదేవాలయాలలోనూ ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు.పెదపూడి మండలంలోని గొల్లలమామిడాడలో గల శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణస్వామి జయంతి, రథసప్తమి వేడుకలు నేడు నిర్వహించనున్నారు. లోకసాక్షి ఐన ఆ సూర్యభగవానుని అర్చించి ఆయన కరుణాకటాక్షాలను పొందే సుదినమే మాఘశుద్ధ సప్తమి అదే ఆయన జన్మ తిథి... సప్తమి. సూర్యుడు జన్మించిన ఈ మాఘమాసంలో రథసప్తమినాడు సూర్యుడిని పూజించే అవకాశంలేనివారు ఏదో ఒక ఆదివారం నాడు పూజించినా సత్ఫలితం ఉంటుందని పెద్దలంటారు. రథసప్తమి నాడు సూర్యోదయానికి పూర్వమే స్నానాధికాలు చేసి సూర్యోదయానంతర దానాలు చెయ్యాలి. ఈరోజు సూర్యభగవానుని ఎదుట ముగ్గువేసి ఆవుపిడకలపై ఆవుపాలతో పొంగలిచేసి చిక్కుడాకులపై ఆ పొంగలిని ఉంచి ఆయనకు నివేదన ఇవ్వాలి.ఇతర మాసములలో సప్తమి తిథులకన్నా మాఘమాసమందలి సప్తమి బాగా విశిష్టమైనది. సూర్యునిగమనం ఏడుగుర్రములు పూన్చిన బంగారు రథం మీద సాగుతుందని వేదము. సూర్యగమనం ప్రకారం ఉత్తరాయణము, ధక్షిణాయనము అని రెండు విధములు





ఆషాడమాసం నుంచి పుష్యమాసం వరకూ ధక్షిణాయనము, సూర్యరథం ధక్షిణాయనంలో ధక్షిణదిశగా పయనిస్తుంది తర్వాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయణ ప్రారంభసూచకము కావునా రథసప్తమి అను పేరు వచ్చినది. అందుకే ఈరోజు పవిత్ర దినంగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. 'భా' అంటే సూర్య కాంతి, 'రతి' అంటే సూర్యుడు కావున సూర్యుడిని ఆరదించువారందరూ భారతీయులు. 'భారతి' అంటే వేధమాత, వేధమాతను ఆరాదించువారు. భారతీయులే. మాఘశుద్ధ సప్తమి సూర్యగ్రహంతో సమానము. ఆరోజు అరుణోదయ వేళ స్నాన, జప, అర్ఘ్య ప్రధాన, తర్పణ, ధానాదుల్ని అనేక కోట్ల పుణ్య ఫలములను ఆయురారోగ్యసంపదలను ఇచ్చును. సప్తమినాడు షష్టితిధి కూడా ఉన్నచో షష్టి సప్తమి తిధుల యోగమునకు పద్మమని పేరు. ఈయోగయు సూర్యునికి అత్యంత ప్రీతికరము. ఆసమయమున ఏడు జిల్లేడు ఆకులను తలపై ధరించి నదీ స్నానంను చేసినచో ఏడు జన్మలలో చేసిన పాపములు నశిస్తాయని గర్గ మహాముని ప్రభోదము. జిల్లేడు ఆకునకు అర్కపత్రమని పేరు. సూర్యునికి అర్క అని పేరు. అందువల్ల సూర్యునికి జిల్లేడు అంటే ప్రీతి. ఏడు జిల్లేడు ఆకులూ సప్తాశ్వములకు చిహ్నం మాత్రమే కాక ఏడు జన్మలలో చేసిన పాపములను ఏడు రకములైన వ్యాధులను నశింపజేస్తాయి. ఈజన్మలోనూ, జన్మాంతరంలోనూ(రెండు), మానసిక, వాచిక, శారీరకములు(మూడు), తెలిసి చేసేవి, తెలియక చేసేవి (రెండు) కలిసి మొత్తం ఏడు పాపములు నేడు రోగాలకు కారణము. రథసప్తమినాడు బంగారము గానీ, వెండినికానీ, రాగినికానీ రథమును చేయించి కుంకుమాధులు దీపములతో అలంకరించి అందు ఎర్రని రంగు గల సూర్యుని ప్రతిమ నుంచి పూజించి గురువునకు ఆరథమును ధానమీయవలెనని, ఆరోజు ఉపవాసముండి సూర్య సంభందమగు రథోత్సవాది .కార్యక్రమములను చూచుచూ కాలక్షేపం చేయాలి. ఇట్లు రథసప్తమి వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహంచే ఆయు: ఆరోగ్యాధి సకల సంపదలు కురియునని పురాణ ప్రభోదము. రథసప్తమి వ్రతము మన సాంప్రధాయమున నిలచియుండుట భారతీయతకు చిహ్నమని పురాణాలు తెలుపుచున్నవి. అందుకే కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో గల గొల్లలమామిడాడ శ్రీ ఉషా, పద్మినీ, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణస్వామికి రథషప్తమి, సూర్యజయంతి ఉత్సవాలతో పాటుగా ఈ నెల 8వతేదీ శనివారం కళ్యాణ మహెూత్సవాలను అత్యంతవైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొవ్వూరిశ్రీనివాస బాలకృష్ణారెడ్డి, ఉత్సవకమిటీనేత మాజీ జెడ్పీటీసీ నత్తి భగవాన్రెడ్డి,తమలంపూడి శివరామారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ లు తెలిపారు.

## సుఫారి హత్య కేసు చేదించిన పోలీసులు

### నలుగురు వ్యక్తులను అరెస్టు

### నాలుగు కోడి కత్తులు, ఒక బైకు, 2000 నగదు స్వాధీనం

### ముద్దయులను ఏసిపి తిలక్

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** జిల్లాలో నందిగామ మండలం, ఐతవరం గ్రామానికి చెందిన కోలా నరసింహారావు తన కుమార్తె 14 నెలల క్రితం ప్రాణ వివాహం



చేసుకున్నట్లు అయితే ఈ ప్రేమ వివాహానికి సహకరించిన మువ్వా గోపిని హత్య చేయాలని ప్రణాళికతో అతనిపై కక్ష పెంచుకొని హైదరాబాద్ కొత్తపేటలో ఉండే పాలంపల్లి విజయకుమార్ కి లక్ష రూపాయిలు సుఫారీ ఇచ్చి ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంక్రాంతి పండుగ సమయంలో మిగిలిన ఇద్దరు ముద్దాయిలతో కలిసి మొత్తం నలుగురు నందిగామ మండలం ఐతవరం వెళ్లి మువ్వా గోపి ఇంటి వద్ద మూడు రోజులు రిక్వి నిర్వహించినట్లు నిర్వహించినట్లు అది కుదరకపోవడంతో మరల నిన్న మొవ్వ గోపిని చంపాలని ఉద్దేశంతో న నందిగామ పట్టణంలో అనుమానాస్పద తిరుగుతుంటే వారిని పట్టుకుని విచారించగా ఈ సమాచారం అంతా తెలిపినట్లు ఏసిపి తిలక్ వెల్లడించాడు. ఈ నలుగురినిఅదుపు తీసుకొని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లుగా కోర్టుకి హాజరు పరుస్తున్నట్లు ఏసిపి తిలక్ వెల్లడించారు

### సెంట్రల్ జైల్ మహిళా శిక్షణను అనుభవిస్తూన్న గిరిజన ఖైదీలను కలిసిన

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** సెంట్రల్ జైల్, మహిళా ప్రత్యేక జైల్ లో శిక్షణను అనుభవిస్తూన్న గిరిజన ఖైదీలను కలిసి వారి సాధక బాధకాలను



ప్రత్యక్షంగా అడిగి తెలుసుకొవడం జరిగిందని ఆంధ్రపదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని రాజమండ్రి కేంద్ర కారాగారాన్ని ఉదయం , మహిళా ప్రత్యేక జైల్ ను సాయంత్రం సందర్శించి, గిరిజన ఖైదీలతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంట్రల్ జైలు, మహిళా ప్రత్యేక ఖైదీలు జైలు అధికారులు, సిబ్బంది తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చెయ్యడం జరిగిందని తెలియ చేశారన్నారు. పర్యటన నేపథ్యాన్ని వివరిస్తూ ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులను నివేదిక రూపంలో ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు.

## పైల్స్ నొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య



**మంత్రాలయం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో చాకలి వసంత్ (32)అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చాకలి వసంత్ గత ఆరు నెలలుగా పైల్స్ నొప్పి, కడుపు నొప్పి తాళలేక ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య హేమవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోష్టు మార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హెడ్ కానిస్టేబుల్ ఎంవి రమణ ఆధ్వర్యంలో పోష్టు మార్టం చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పేర్కొన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోండి మహాప్రభో

**హిందూపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని చేనేత కార్మికులకు రేషన్ సబ్సిడీ పథకం అందజేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని సోమవారం ఫిర్యాదుల



దినోత్సవం లో కలెక్టర్ చేతన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు రేషన్ పై సబ్సిడీ అందజేసి కార్మికులను ఆదుకోండి మహాప్రభు అని కలెక్టర్ ను కోరారు. గత ప్రభుత్వంలో ఆల్ కేజీల రేషంకు 1000 రూపాయలు సబ్సిడీ అందజేసేవారు ఎన్నికల ముందు ప్రస్తుత ప్రభుత్వం నాలుగు కేజీల రేషంకు 2000 రూపాయలు సబ్సిడీ అందజేస్తామని మాట ఇచ్చి మాట మార్చారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని చేనేత కార్మికులు వేడుకొన్నారు. అదేవిధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయాలని వారు కలెక్టర్ తో మొరపెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక సభ్యులు దేవరాజ్,బాబుసాబ్, అమర్నాథ్ రెడ్డి, నరసింహులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.

## బడ్జెట్ పై అవగాహన సదస్సు

**కొత్తపేట ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** కొత్తపేట విశ్వ కవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్,డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.కె పి




రాజు అధ్యక్షతన2025-26 కేంద్ర బడ్జెట్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసే ప్రధాన పత్రమని విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ఆరోగ్యం, పన్ను విధానం, ఉపాధి వంటి కీలక రంగాలపై బడ్జెట్ ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా అవసరమన్నారు. అనంతరం అధ్యాపకులు టి రమాదేవి,డా.కె సత్యనారాయణ కేంద్ర బడ్జెట్ ను ఉద్దేశించి మాట్లాడారు.2025-26 బడ్జెట్ ను విద్యార్థులు చదివి వినిపించగా ప్రొజెక్టర్ ద్వారా కేంద్ర బడ్జెట్ ముఖ్యాంశాలు వీక్షించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 48 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

**ఉదయగిరి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఉదయగిరి మండలంలోని వెంగళరావు నగర్ లో 1977 సంవత్సరం నుండి ఈరోజు వరకు స్మశాన వాటిక లేకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా వెంగళరావు నగర్ గ్రామస్తులు మాట్లాడుతూ, గతంలో మేము పాత చౌడేపల్లి అనే మునకు ప్రాంతంలో ఉండేవాళ్ళం అప్పట్లో మా ఊరు మునిగిపోయిన కారణం చేత అక్కడినుండి ఈ ప్రాంతానికి వలస రావడం జరిగిందన్నారు. 1977లో అప్పటి కలెక్టర్ అర్జున్ రావు ఉదయగిరి శాసనసభ్యులు పొన్నబోయిన చెంచురామయ్య అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆధ్వర్యంలో మాకు ఇక్కడ స్థలాలు వేరు పరచడం, మరియు అప్పటి నుండి ఇప్పటివరకు మాకు స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నాము అన్నారు . ఇందులో ఎస్సీ, బిసి, ఓసి, మైనారిటీలు నివాసం ఉంటున్నారు. వీరిలో ఏ ఒక్కరు చనిపోయిన పార్థివ దేహాలను సమాధులు చేయడానికి ఒక సెంటు భూమి కూడా లేదని, కారణం మా ఊరు చుట్టూ ఫారెస్ట్ ల్యాండ్ ఉందని ,ఎవరు చనిపోయిన ఫారెస్ట్ లోకి తీసుకురావాలన్నారు. భూస్థాపన చేయడానికి ఫారెస్ట్ ఆఫీసర్లు అబ్జెక్షన్ పెడితే చనిపోయిన వారి దేహాలను మా ఇళ్లలోనే పెట్టుకునే పరిస్థితులు ఏర్పడుతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ లోకి చనిపోయిన వారిని తీసుకు రావాలంటే



సరైన దారి కూడా లేని పరిస్థితులు, వర్షం పడితే మోకాళ్ళ లోతు నీళ్లలో మోసుకొని పోవాలని, మనిషి చనిపోయిన ప్రతిసారి జెసిబి సహాయంతో దారి బాగు చేసుకుని పార్థివ దేహాలను మోసుకొని వెళ్లాల్సి వస్తుందన్నారు . ఈ సమస్య గత 48 సంవత్సరాలుగా ఎన్నోసార్లు ఆఫీసులు చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చినా ,ఎమ్మెల్యేలకు మంత్రులకు వినతి పత్రాలు అందించినా ,మా సమస్యను పట్టించుకున్న నాధుడే లేడు, ఈ సమస్య ఇప్పటికీ వెంటాడుతూనే ఉందని, ప్రభుత్వాలు ఎన్ని మారిన మా పరిస్థితులు, మా తలరాతలు మారలేదని వెంగళరావు నగర్ గ్రామస్తులు ఈ సందర్భంగా వారి బాధను వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్న మాకు తప్పక న్యాయం చేస్తాడని, మా బాధలు ఆయనే తీర్చగలరని, మాకు నమ్మకం కలిగినందున ఈ విషయంలో ఆయన తప్ప మాకు న్యాయం చేసేవారు లేరని మేము నమ్ముతున్నాము అన్నారు . ఆయన వెంటనే చొరవ తీసుకుని మా గ్రామ సమస్యను తీర్చాలని మేము ప్రాధేయ పడుతున్నామని, మా ఈ సమస్యను ఆయన పరిష్కరించాలని మీడియా ముఖంగా ఆయనకు విన్నవించుకుంటున్నామన్నారు.

సూర్య



## ఘనంగా స్వామి అమ్మవార్ల పల్లకి సేవ



**మహానంది ( ఫిబ్రవరి 03) సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో సోమవారం సాయంత్రం పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## పాఠశాల విలీన ప్రక్రియను
# నిలుపుదల చేయాలి

**ఆలమూరు ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండల కేంద్రమైన ఆలమూరు ఎస్సీ కాలనీలోని చర్చి వీధి ఎంపీపీ పాఠశాలను గ్రామం మధ్యలోని పాఠశాలలో విలీనం చేయాలన్న



ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరుతూ సోమవారం ఎంఈఓ 2 పీవీ సుబ్బరాజుకు ఆ పాఠశాల విద్యా కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఎస్సి మరియు బిసి విద్యార్థులు సుమారు 42 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఈ పాఠశాలను తరలించడం వల్ల వేరే పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు ప్రధాన రహదారైన రావులపాలెం – కాకినాడ రహదారిని దాటాల్సి ఉంటుందని దీనితో ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. పాఠశాలను తరలించడం వల్ల పలువురు విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. విలీనం చేయబోతున్న శెట్టిబలిజ రామాలయం సమీపంలోని పాఠశాలలో ఎటువంటి వసతులు లేవని ఆ పాఠశాలలో ఏ పాఠశాలను విలీనం చేయరాదని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ నాతి నాగమణి, వైస్ చైర్మన్ అంగాడి వెంకటలక్ష్మి, గూటం తులసి, తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో ఛాంపియన్ షిప్ లో....
# బంగారు పతకం సాధించిన నితిన్ సాయి

**పామిడి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** ఈస్ట్ గోదావరి జిల్లా కాకినాడలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి ఫస్ట్ ఎన్టీఆర్ మెమోరియల్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో



పామిడి పట్టణానికి చెందిన మహేశ్వరి ఓబులేసుల కుమారుడు ఎం.నితిష్ సాయి అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా ఏపీ గ్రాండ్ మాస్టర్ బాబురావు నితీష్ ప్రతిభ ను చూసి అభినందనలతో ముంచేతారు. బంగారు పతకం సాధించి విజయంతో సోమవారం పామిడి పట్టడానికి విచ్చేసిన ఎం.నితిన్ సాయి, మాస్టర్ తులసీరామ్, మాస్టర్ నరసింహ వీరికి శాలువా పూలమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికిన నాలుగో వార్డ్ కాలనీవాసులు. అనంతరం బొడ్రాయి దగ్గర నుంచి నితిన్ సాయిని విజయోత్సవ ర్యాలీతో కాలనీలోకి స్వాగతం పలికారు. ఈ విజయం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కల్లుమడి చలపతి,రమేష్, గోపాల్,కరూర్ నాగరాజు, మునయ్య, మాన క్రింద రాము,రాచేపల్లి రాముడు, రాజన్న, నాగార్జున, ఆది, చంద్ర, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నకు లక్ష విరాళం




**ఆత్రేయపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** ఏడు వారాల వెంకన్నకు భక్తులు విరాళం చేశారు. 7 వారాలు 7 ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవముగా పిలబడుతున్న, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తులు విరాళం అందజేశారు. మండపేటకు చెందిన మేక సత్య సాయి కాశీ వినయ్ గ వారి కుటుంబ సభ్యులు కలసి సుమారు 1,01,116 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దేవస్థానం ఉప కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు.

## పోరాటంతోనే భీమోలు 342 ఎకరాల
# భూమిని కాపాడుకుంటాం

**11న భీమోలు కు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాక**

**గోపాలపురం ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** భూ పోరాటాల ద్వారానే భీమోలు పంచాయితీ లో ఉన్న 342 ఎకరాల పట్టాదారుల భూమిని కాపాడు కుంటామని సీపీఐ జిల్లా



కార్యదర్శి తాటిపాక మధు తెలిపారు. సోమవారం మండలంలోని భీమోలు గ్రామంలో సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం కాకులపాటి వెంకట రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టాదారులను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్ వున్న భీమోలు భూ సమస్య పరిష్కారానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ చొరవ తీసుకుని రాష్ట్ర రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో మాట్లాడి వారిని మన ఊరు కి తీసుకుని వచ్చారని ఆయన అన్నారు. కోర్టు లో కేసు విచారణ జరుగుతున్న మనం పోరాటం వదల కుండా ఒక పక్క కోర్టు మరోపక్క పోరాటం రెండు రూపాలలో ఉద్యమించాలని మధు సూచించారు ఫిబ్రవరి 11 తేదీన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ బీమోలు వస్తారని ఇక్కడ సభ జరుపుకుని భవిష్యత్ కార్యాచరణ. కు సిద్ధం కావాలని మధు కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల పూడి సునీల్ వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా ఉపాధ్యక్షులు టి నాగేశ్వరరావు, సత్యనారాయణ , రాంబాబు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూతనిచ్చిన
# ఎటపాక మండల వైఎస్సార్ సీపీ నాయకులు

**ఎటపాక ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని నల్లకుంట పంచాయతీలో ఊయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ లు నివాసం ఉంటున్న ఇల్లు నిన్న సాయంత్రం పూర్తిగా అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. కళ్ళ ముందు ఇల్లు కాలిపోవడంతో చేసేదేమీ లేక నిరాశ్రయులై కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్పందించి గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సహాయ సహకారాలతో, ఎటపాక మండల వైఎస్ఆర్సిపి



నేతృత్వంలో ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులు, మరియు నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు , రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మండల యువజన నాయకుడు ముత్తిపోయిన రాము, శీలం నాగేశ్వరావు ధార రవి కోడూరి నవీన్ ధారా రమేష్,కురసం రాజశేఖర్ తెల్లం నారాయణ, సర్పంచ్ తెల్లం రావులమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాకర్ల ఫారెస్ట్ లో అసాంఘిక కార్యక్రమాలు

**అటవీ సంరక్షణ ను పట్టించుకోని అధికారులు.**

**విజిటింగ్ కు వచ్చినట్లు అప్పు డప్పుడు ఒ కన్నేసి వెళుతున్న ఫారెస్ట్ గార్డులు.**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** జిల్లాలోని కాకర్ల ఫారెస్ట్లో చెట్లు నరికి , కలప ను దొంగిలిస్తున్న అక్రమార్కులు. అటవీ పరిధి లో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు,



వ్యభిచార కార్య కలాపాలు. ఇటీవల సమీప గ్రామం లోని కోళ్ల ఫారం లో మృత్యు వాత పడ్డ పదుల సంఖ్య లో కోళ్ల ను అటవీ ప్రాంతం లో దహనం చేసిన వైనం. అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత అని ప్రభుత్వాలు ప్రకటన లు తప్పించి వాటి సంరక్షణ కు తీసుకుంటున్న చర్యలు మృగ్యం. ఆడవులను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడి నపుడే వాతా వరణ సమతుల్యం తో సమాజానికి మేలు జరుగుతుందని పర్యావరణ వేత్తలు సూచన. అలా గాకుండా తమ స్వార్ధం కోసం అడవులను నరికి తే ఆది శాపం గా మారి మనల్ని వెంటాడు తుందని పర్యావరణ ప్రేమికులు చెపుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు కాకర్ల ఫారెస్ట్ లో అక్రమాలకు అడ్డు కట్ట వేసేందుకు చర్యలు తీసుకోవాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు.

# మండలంలో వైస్సార్సీపీ కి భారీ షాక్

**వెదుళ్లపల్లి గ్రామం నుండి 50 మంది భారీగా జనసేన పార్టీలోకి చేరిక**

**మాజీ సొసైటీ అధ్యక్షుడు తన్నీరు త్రిమూర్తులు చేరిక**

**తూర్పుగోదావరి ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** వెదుళ్ళపల్లి గ్రామంలో ఈరోజు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో మండల సీనియర్






నాయకులు మరియు మాజీ సొసైటీ అధ్యక్షుడు తన్నీరు త్రిమూర్తులు తో పాటు 50 మంది వైసిపి పార్టీ నాయకులు జనసేన పార్టీలో చేరడం జరిగింది. జనసేన పార్టీ లో చేరిన వారిలో మాజీ సొసైటీ అధ్యక్షులు తన్నీరు త్రిమూర్తులు , తన్నీరు చిన్నికృష్ణ , తన్నీరు నాగేశ్వరరావు , తన్నీరు శ్రీనివాసరావు , తన్నీరు మోహనరావు , తన్నీరు మురళీ మోహన్ , జిత్తుగ చిట్టిబాబు , కొండేటి సూరిబాబు , చిలువూరి నాగేశ్వరరావు, అల్లాటి సత్యనారాయణ వారితోపాటు కొంతమంది నాయకులు వారి సిద్ధాంతాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యణ్ ఆశయాలు సిద్దాంతాలు నచ్చి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖసినీనటుడు సోను సూద్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును
# మర్యాదపూర్వకంగా కలయిక

**గన్నవరం ఫిబ్రవరి0 3సూర్య న్యూస్ :** సోనుసూద్ ను ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం



ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రాష్ట్రానికి నాలుగు అంబులెన్స్ లను అందించిన విషయం తెలిసిందే ఈ క్రమంలో హైదారాబాద్ వెళ్లేందుకు గన్నవరం విమానాశ్రయం కు చేరుకున్న సోను సూద్ ఎమ్మెల్యే యార్లగడ్డను కలిశారు. ఈ సందర్భంగా సోనుసూద్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే యార్లగడ్డ అభినందించారు. ఇటు సినిమాల్లో రాణిస్తూ అటు సేవా సేవా కార్యక్రమాలు చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు.

## పవన్ కళ్యాణ్ మంత్రా...!
# ఉప ముఖ్యమంత్రా...!

**చట్ట బద్దత లేని ఉప ముఖ్యమంత్రి హొదా రాజ్యాంగ విరుద్ధం**

**అందరము మంత్రులమే పవన్ కళ్యాణ్ ఒక్కరే ఉప ముఖ్యమంత్రి ఎలా..!**

**అంటు తోటి మంత్రులు గుసగుసలు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 03 సూర్య న్యూస్ :** పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి పదవిపై గవర్నర్ వివరణ ఇవ్వాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన




కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కోరారు. ఆంధ్రప్రదేశ్ కు పవన్ కళ్యాణ్ మంత్రా ! ఉప ముఖ్యమంత్రా ! అనే సందేహం ఆంధ్రులతో పాటుగా ఇతర ప్రాంతాల్లోను పుంకాను పుంకానులుగా చర్చ జరుగుతుంది . చట్ట బద్దంగా పవన్ కళ్యాణ్ అనుభవించే హొదా ఏమిటో మెజార్టీ ప్రజలకు అర్ధం కావటం లేదు . భాద్యతా హితమైన మంత్రి పదవిలో ఉంటు ఉప ముఖ్యమంత్రిగా కొనసాగటం , ప్రచార హొదా పొందటం ఆశ్చర్యంగా వుంది . చట్ట విరుద్ధంగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హొదాలో అనదికారికంగా కొనసాగుతున్నట్టు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి . ఏ జిఓ రూలు ప్రకారం, నిబంధనలు మేరకు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారో కూటమి ప్రభుత్వమే తెలియచేయాలి . ఏపీ కేబినెట్ లో మంత్రులకు శాఖలు చట్ట బద్దంగా వున్నాయని , ముఖ్యమంత్రి వర్యులకు చట్ట బద్ధమైన సర్వ హక్కులు వున్నాయని , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హొదాలో పెట్టే ఏ సంతకానికైనా చట్ట బద్దత ఉంటుందా ! ప్రభుత్వం ఏర్పడి సుమారు 7 నెలలు కావొస్తున్నదని , ఇప్పటి వరకు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హొదా లో పెట్టిన సంతకాలకు చట్ట బద్దత ఉంటుందా ! అలాంటి సంతకాలతో ఉన్నటు వంటి ఫైల్స్ పరిస్థితి ఏమిటి ! న్యాయపరమైన వివాదాలు తలెత్తినచో పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హొదాలో చేసిన సంతకానికి అర్హత ఉంటుందా అని ఆయన సందేహం వ్యక్త పరిచారు . చంద్రబాబు కూటమి సర్కార్ లో రాజ్యాంగ బద్దంగా గవర్నర్ సమక్షంలో పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణం చేసారు . ఉప ముఖ్యమంత్రిగా స్వయం ప్రకటనతో చర్చకు దారితీస్తున్నారు . తోటి మంత్రుల కన్నా అదనపు ప్రోటోకాల్ సౌకర్యాలు కల్పిస్తున్నారు . చట్ట విరుద్ధంగా కూటమి సర్కార్ లో ఉప ముఖ్యమంత్రిగా కొనసాగటం రాజ్యాంగ విరుద్ధంగా బావించాలి . చట్ట పరమైన అర్హత లేని ఉప ముఖ్యమంత్రి హొదాను పవన్ కళ్యాణ్ అనుభవించటంపై పవన్ కళ్యానే వివరణ ఇవ్వాలి . లేనిచో ఆంధ్రప్రదేశ్ సర్కార్ అసెంబ్లీ లో పవన్ కళ్యాణ్ కోసం ప్రత్యేక తీర్మానం చేసి ఉప ముఖ్యమంత్రి పదవికి చట్ట బద్దత కల్పించాలి . అసెంబ్లీ తీర్మానం అనంతరం ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించాలి. ప్రభుత్వమే చట్టాలను , రాజ్యాంగాన్ని గౌరవించక పోతే శాంతి భద్రతల సమస్యలకు భరోసా ఏమిటని , పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హొదా అధికార దుర్వినియోగం కాదా ! తక్షణమే పవన్ కళ్యాణ్ అనుభవిస్తున్న ఉప ముఖ్యమంత్రి హొదా కు చట్ట బద్దత కల్పించి రాజ్యాంగ ప్రతిష్టను కాపాడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , ఎమ్ డి హుస్సేన్ , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , వల్లి శ్రీనివాసరావు , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , సుంకర వెంకట భాస్కర రంగారావు , మార్త ప్రభాకర్ , ఆకుల మణికాంత్, దుద్దే త్రినాద్, వాడపల్లి జ్యోతిష్ , అలజంగి రాజు , చల్లా శివ దుర్గ , చల్లా సాంబశివరావు , మాసా అప్పాయమ్మ , దడాల జ్యోతి , దడాల జ్యోతిర్మయి, చల్లా అఖిల్, చల్లా వంశీ తదితరులు పాల్గొనియున్నారు.

## అంగరంగ వైభవంగా శివ కళ్యాణం మహొత్సవం

**నందిగామ ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని మునగచర్ల గ్రామంలో వెలసిన శ్రీ గంగా పార్వతి సమేత భవాని శంకర స్వామి దేవాలయంలో శివ కళ్యాణ మహొత్సవం భక్తుల మధ్య





అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేసవిలో నీటి వసతి తీర్చడం కోసం చేతి బోరుకు విద్యుత్ మోటారు కనెక్షన్ ఏర్పాటు

**హొళగుంద ఫిబ్రవరి 03 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక సినిమా రోడ్డు వద్ద కాలనీవాసులు నీటి కోసం ఇబ్బందులు పడరాదని పంచాయతీ సర్పంచు చలువాది రంగమ్మ మరియు తనయుడు చలువది పంపాపతి, మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు ఆ కాలనీ ప్రధాన రహదారి వద్ద వృధాగా ఉన్న చేతి పంపుబోరును మరమ్మత్తులు చేపించి దానికి విద్యుత్ మోటారును కనెక్షన్ చేయించడం జరిగింది. ఈ నేపథ్యంలో కాలనీవాసులతో పంచాయితీ సర్పంచ్ మరియు సెక్రటరీ లు మాట్లాడుతూ గ్రామంలో కొలువైన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా ఇతర గ్రామాల నుండి ఎంతోమంది వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకై నీతి సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా బోరును మరమ్మతు చేయించడం జరిగిందని వారు తెలిపారు. కాలనీవాసులకు బోరును మరమ్మతులు చేయించడంతో కాలనీ వాసులు నిసార్,గని, తదితరులు సర్పంచుకు పంచాయతీ సెక్రటరీకి, మరియు వాటర్ మ్యాన్





గోపాల్, పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

**రహదారి దుమ్ము నుండి ప్రజలను కాపాడేందుకై...!** మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు ప్రధాన రహదారి రాకపోకల వాహనాలతో దుమ్ముదులి ఎక్కువై ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందిగా కలగకుండా పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు చలవాది పంపపతి, పంచాయతీ సెక్రటరీ లో ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా ప్రధాన రహదారికి నీటిని పోయించి రహదారి దుమ్ము రాకుండా చర్యలు చేపట్టామన్నారు. అలాగే శ్రీ సిద్దేశ్వర రథోత్సవం సందర్భంగా కూడా గ్రామంల్లోని పలు వీధులలో పారిశుధ్యం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వారన్నారు. అలాగే జాతర సందర్భంగా వచ్చే ఇతర ప్రాంతాల వారికి సైతం ప్రత్యేక సదుపాయాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు.